## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO: APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి: 3 | సంచిక: 33 | గురువారం, ఆగస్టు 29, 2024 | ఎడిటర్: పి .వేణుగోపాల్ రెడ్డి | పేజీలు: 08 | వెల: రూ.2/-


## హైడ్రా కేవలం హైదరాబాద్‌కే

# పరిమితమన్న సీఎం

- మీడియాతో చిట్ చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
- కవితకు బెయిల్ ఎలా వచ్చిందో వివరించిన రేవంత్
- 111 జీవోను గత ప్రభుత్వం ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు
- రూ.17933 కోట్లు రుణమాఫీకి జమ చేశామన్నారు
- పైన ఉన్న అమౌంట్ కట్టేస్తే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు.



హైదరాబాద్‌లో సంచలనంగా మారిన హైడ్రా కూల్చివేతలు, కవితకు బెయిల్, రైతు రుణమాఫీ లాంటి కీలక అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. మీడియాతో చిట్ చాట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి.. ఎవ్వరినీ వదిలిపెట్టేది లేదని.. హైడ్రా తన పని తాను చేసుకుపోతుందని చెప్పుకొచ్చారు. ఓఆర్ఆర్ అవతల ఉన్న గ్రామ పంచాయతీలు కూడా హైడ్రా పరిధిలో ఉన్నాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత

- కవితకు కేటీఆర్ ఏం గిఫ్ట్ ఇచ్చారని చర్చ
- నెట్టింట రకరకాల కామెంట్లు చేస్తున్న శ్రేణులు



## ఒంగోలులో ఎఫ్ఎం రేడియో స్టేషన్

- ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం
- దేశవ్యాప్తంగా 234, రాష్ట్రంలో 22 చోట్ల ఏర్పాటుకు చర్యలు



ఒంగోలు (కార్పొరేషన్), ఆగస్టు 28: కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయనున్న ఎఫ్ఎం రేడియో స్టేషన్లలో ఒంగోలు నగరానికి స్థానం దక్కింది. బుధవారం ఇందుకు సంబంధించి ఢిల్లీ పీఐబీ ద్వారా సమాచారం వెలువడింది.

## పంచాయతీలకు నిధులొచ్చాయ్

- ఖాతాలకు రూ.37.95 కోట్లు
- రూ.4.64 లక్షలు వడ్డీ కూడా జమ
- గ్రామాల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు అవకాశం
- నిధులు లేక కునారిల్లుతున్న పల్లెలకు ఊరట



## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!



- క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నా
- రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది
- ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..

## మాగాణి సాగు

# ప్రశ్నార్థకం

సాగర్ ఆయకట్టు రైతుల్లో అయోమయ పరిస్థితి నెలకొంది. వరిసాగుకు నీరు ఇస్తారో.. లేదో అన్న విషయం అర్థంకాక తర్జనభర్జన పడుతున్నారు. శ్రీశైలం, సాగర్ జలాశయాలలో నిండుగా నీరున్నప్పటికీ రెండో జోన్‌లో ఆరుతడి పంటలకు మాత్రమే సరఫరా చేస్తామని అధికారులు ప్రకటించడంపై అన్నదాతలు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. గత రెండేళ్లు సక్రమంగా వర్షాలు లేక, జలాశయాల్లో నీరు చేరక ఆయకట్టులో వరి సాగుకు నోచుకు లేదు. ఈ ఏడాది వరుణదేవుడు కరుణించి జలాశయాల్లోకి పుష్కలంగా నీరు చేరినప్పటికీ మాగాణికి ఇవ్వలేమని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందని రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. జిల్లాలో సాగర్ కింద 4.5లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అందులో దర్శి ప్రాంతంలోని భూముల్లో కంది, సజ్జ పైర్లు వేశారు. జలాశయాలు నిండటంతో నీరు ఇస్తారన్న ఆశతో కొందరు రైతులు ఆ పైర్లను తీసేసి వరి నారు పోశారు. వారంతా అధికారుల ప్రకటనతో ఏమి చేయాలో పాలుపోక మదనపడుతున్నారు.

- డ్యాంలు పొంగిపొర్లుతున్నా ఉమ్మడి జిల్లాలో నీటి ఇక్కట్లు
- అవసరం 69 టీఎంసీలు.. వాటా ప్రకారం వచ్చేది 56.76
- వర్షాలతో లోటు నీరు సర్దుబాటు
- ఆరుతడి పంటలకే సాగర్ జలాలు అని యంత్రాంగం ప్రకటన
- ఆందోళనలో ఆయకట్టు రైతులు
- గతేడాది నీరు లేక నిలిచిన సాగు



## భాస్కర్ పండ సతీమణి నాగమణి దశాహంలో పాల్గొన్న గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ శర్మ




జన సముద్రం ఆగస్టు 28 బ్యూరో చీఫ్ ఏపీ & టిజి ఆగస్టు 19వ తేదీ చత్తీస్గడ్ స్టేట్ జగదల్పూర్ పట్టణంలో మరణించిన స్వర్గీయ పట్టేవర్ధనం భాస్కర్ పండ సతీమణి శ్రీ మతి నాగమణి క్రియాకర్మలు పాల్వంచ పట్టణంలో జరుగుతున్నాయి. ముందుగా ఆగస్టు 27వ తేదీ నాగమణి చితా బస్మాని భద్రాచలం పవిత్ర గోదావరి నదిలో నిమజ్జనం చేయడం జరిగింది. శ్రావణ బహుళ దశమి బుధవారం పాల్వంచలో దశాహం నిర్వహించారు. నాగమణి దహిూత్రు లైన కృష్ణ శర్మ సోదరులు కర్తలుగా బాధ్యతలు నిర్వహించారు. అనేకమందికి వివిధ రూపాలలో ఉపయోగపడ్డ స్వర్గీయ భాస్కర్ పండా సతీమణికి ఈరోజు జరిగిన దశాహకార్యక్రమంలో గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామావజ్ఞల. రవికుమార్ శర్మ రాష్ట్ర ఉపాధ్యక్షులు పురాణం. రామప్ప శాస్త్రి ,రాష్ట్ర కార్యదర్శి బుక్కపట్నం. రామాచార్యులు జిల్లా బ్రాహ్మణ ప్రముఖులు కౌత. ప్రసాద్ శర్మ, సుమన్ శర్మ తదితరులు పాల్గొని శ్రీమతి నాగమణికి ఘనంగా నివాళులు సమర్పించారు.

## ఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాలలోని ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్‌ను సందర్శించిన జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్




యాదాద్రి భువనగిరి జన సముద్రం జిల్లా ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి డిగ్రీ కళాశాలలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ను బుధవారం యునివర్సిటీ జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ కు సంబంధించిన నిర్వాహకులతో, సంబంధిత సబ్జెక్టులకు చెందిన కౌన్సిలర్ల తో సమావేశమై , వివిధ అంశాలపై చర్చించారు. స్టడీ సెంటర్‌లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించుటకు వినూత్నమైన ఔట్‌రీచ్ కార్యక్రమాలు, మెరుగైన అకడమిక్ ఆఫర్‌లు, మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. అనంతరం యునివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధారాణి పోన్ ఇన్ కార్యక్రమంలో మాట్లాడుతూ డిగ్రీ, పీజి విద్యలను చదువుకోవాలనుకునే వారికి అందుబాటులో ఉండేలా, నాణ్యమైన విద్యను అందించడానికి గత 40 సంవత్సరాలుగా యునివర్సిటీ పనిచేస్తుందన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు విజయాలు సాధించడానికి అవసరమైన నైపుణ్యాలను,పరిజ్ఞానాన్ని అందించడానికి అధ్యయన కేంద్రాలు రెట్టింపు ప్రయత్నాలను చేయాలని ఆమె కోరారు ఈ సందర్భంగా, స్టడీ సెంటర్ కో ఆర్డినేర్‌హా డాక్టర్ గంజి రమేశ్ వినతిపై స్టడీ సెంటర్ కు కావలసిన ఫర్నీచర్, లాప్ టాప్, ప్రింటర్ మొదలైన మౌలిక సదుపాయాలు వెంటనే సమకూర్చుటకు జాయింట్ డైరెక్టర్ ధర్మానాయక్ సమ్మతిని తెలియజేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్, స్టడీ సెంటర్ కో- ఆర్డినేర్ డాక్టర్ జి.రమేశ్, స్టడీ సెంటర్ జాక్టో బి.బాలయ్య, అధ్యాపకులు బాల్ రెడ్డి, సుధ, శివప్రసాద్, సత్యనారాయణ, బాల రాజు, పాండురంగం, లింగ స్వామి, శివ, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆర్థిక సాయం



బుధవారం జన సముద్రం జిల్లా ప్రతినిధి:- ఆత్మకూరు ఎం: మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నోముల యాదగిరి గారి తల్లి అమరావతి అనారోగ్యంతో మరణించడం జరిగింది...విషయం తెలుసుకున్న స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి గారు మృతురాలు అమరావతి గారి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపడం జరిగింది అనంతరం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య స్ఫూర్తితో తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు వారి కుటుంబానికి 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో PACS ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి మాజీ ఎంపిటిసి దిగోజు నర్సింహచారి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు పంజాల నర్సయ్య,పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ నాయకులు కట్టేకోల హన్మంతు,నాగం లక్ష్మారెడ్డి, తవిటీ రాములు,సుల్తాన్ పురుషోత్తం,జన్నాయికోడె యుగేందర్,బొంత అంజయ్య,రంగ శ్రీను,దొంతరబోయిన భాస్కర్,యాస వెంకట్ రెడ్డి,ఎండి ఉస్మాన్,పారుపల్లి బాలకృష్ణ,నల్ల నర్సయ్య,డబ్బెటీ రాములు,ఎలగందుల శ్రీనివాస్,కోరే మల్లేష్,తవిటి వెంకన్న,శిమ్మయ్య,కిరణ్, సుభాష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## బానోత్ కెసియ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### - ఎమ్మెల్యే కోరం కనకయ్య



కామేపల్లి మండలం జనసముద్రం ఆగస్టు 28 : మండలంలోని బర్లగూడెం గ్రామంలో, పొన్నెకల్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బానోతు తులసి భర్త బానోత్ కెసియ నాయక్ అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహాన్ని బుధవారం నాడు సందర్శించి పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించిన శాసనసభ్యులు శ్రీ కోరంకనకయ్య గారు మరియు మండల కమిటీ, ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతి నీ వ్యక్తపరిచి అధైర్య చందవద్దని, వారికి మనో ధైర్యం కల్పించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ మాలోతు సరిరామ్ నాయక్, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ బాబు నాయక్, భూక్య బాలునాయక్, భూక్య నందు, కిషన్ నాయక్ ప్రేమ్ కుమార్, తదితరు పాల్గొన్నారు

## బైకును తప్పించబోయి డివైడర్ ఎక్కిన ఆర్టీసీ బస్సు

### - తీవ్ర గాయాలతో బైక్ రైడర్.




జన సముద్రం రిపోర్టర్, చిన్నకోడూరు మండలం: ఈరోజు మధ్యాహ్నాం దాదాపు ఒంటిగంట సమయంలో సిద్దిపేట - కరీంనగర్ జాతీయ రహదారి పై రాంగ్ సైడ్ లో వెళుతున్నటువంటి చిన్నకోడూరు గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ శ్రీ గొట్టిపర్తి విశ్వనాథం తన బైక్ పై వెళుతూ రోడ్డును క్రాస్ చేస్తున్న సమయంలో ఎదురుగా వస్తున్నటువంటి ఆసిఫాబాద్ డిపో సూపర్ లగ్జరీ బస్సును ఢీకొన్నాడు. బైక్ రైడర్ ను తప్పించబోయి ఆర్టీసీ బస్సు, కుడి వైపుకు దూసుకెళ్లి డివైడర్ పైకి వెళ్లి ఆగింది. బస్సులో ఉన్న ప్రయాణికులకు ప్రమాదం తప్పినది. ఈ ప్రమాదంలోబైక్ రైడర్ శ్రీ విశ్వనాథం కు, ఒక కాలు మూడు భాగాలలో విరిగిపోయినట్టు సిద్దిపేట ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు ప్రకటించారు. తలకు తీవ్రమైన గాయాలు అవడంతో, పేషంటును వెంటనే హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. గాయపడిన వ్యక్తి యొక్క పరిస్థితి సీరియస్ గా ఉన్నదని బంధువులు తెలిపారు.ఆస్పత్రి వైద్యులు ట్రీట్మెంట్ చేస్తున్నారు.

## అనారోగ్యంతో మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం..



జన సముద్రం జిల్లా ప్రతినిధి:- అరూరు గ్రామంలో లోతుకుంట స్వామి కుమారుడు మణిచరణ్ అనారోగ్య కారణాల వల్ల మరణించాడు, వారి కుటుంబానికి 5000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని డిసిసిఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, జనరల్ సెక్రటరీ కోడితల కరుణాకర్,దమెర అంజయ్య , జకిడి నర్సిరెడ్డి, కొప్పుల బాల రాజు,బుర్ర శ్రీ శైలం, మహేష్,K.మధు ,.సీను,కాదరి నరేష్, వేముల ఎట్టయ్య, ఎర్ర సాయి,మాటూరి మెగులయ ,రెబస్ నరేష్, బ్రహ్మయ్య చారి, కోపుల దాసు, నల సత్తయ్య జినుకల బాల నరసింహ, వేముల నరసింహ, ఎర్ర శ్రీను బాసానిశీనివాస్, మరి ముత్యాలు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిట్కూరి లక్ష్మమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం..




యాదాద్రి భువనగిరి జన సముద్ర జిల్లా ప్రతినిధి:ఃఁ భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో మాజీ ఉపసర్పంచ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ ఇటీవల గ్రామంలో బీద కుటుంబానికి చెందిన బిట్కూరి లక్ష్మమ్మ ఆరోగ్యంతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి విమర్శించారు తన వంతు సహాయంగా ఆ కుటుంబానికి 5000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన గ్రామంలో ఎవరికీ ఇబ్బందులు ఉన్న వారి ఆదుకోవడమే తన చేతనైన సాయం అందిస్తూ ఎన్నో సామాజిక కార్యక్రమాల్లో చేస్తుంటానని తెలిపారు.

## రుద్ర లక్ష్మయ్య మరణం సిపిఎం తీరనిలోటు...



కామేపల్లి జనసముద్రంఆగస్టు 28 : కామేపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన రుద్ర లక్ష్మయ్య సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గతంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శిగా మద్దులపల్లి లో కూలీల సమస్యలపై పాలేరుల సమస్యలపై అనేక కృషి చేశారుఆయనపై కూలి రేట్ల సమస్యలపై జరిగిన పోరాటంలో అగ్రభాగాన ఉండి పనిచేశారు ఆయన మరణం పార్టీకి తీరని లోటు ఆయన మృతదేహం సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి జండా కప్పి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సాగర్ సంతాపం సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాదావత్ శ్రీను గుండా వెంకట్ రెడ్డి కొటేరు నర్సిరెడ్డి సకినాల శీను అడపా రామనాథం కుందూరు వెంకట్ రెడ్డి రామాచారి కోటేరు సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ ఆద్వర్యంలో షాధిఖాన చైర్మెన్ కు ఘన సన్మానం



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణం షాది ఖాన చైర్మెన్ గా ఎన్నికైన మహమ్మద్ యేజాజ్ ను మాజీ కౌన్సిలర్ దేవరకొండ నర్సింహ చారి ఆద్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఏజాజ్ ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి షాదీ ఖానా పదవికి ఎంపిక చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్ మహంకాళి సురేష్ కానుగాంటి ప్రేమ్ కుమార్ కుంచం రాజు బుగ్గ రమేశ్ దేవరకొండ నవ నందన్ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చిన్నబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్



జనసముద్రం చిన్నంబావి/ ఆగస్టు28 చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి శ్రీ మీనిగా రంగమ్మ- రాముడు గార్ల ఆహ్వానం మేరకు వారి కుమారుడైన శ్యాంసుందర్ వివాహానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి. చంద్రశేఖర్ యాదవ్ హాజరయ్యారు. జటప్రోలు గ్రామ మాధవస్వామి ఆలయంలో జరిగిన శ్యామ్ సుందర్‌పవిత్ర నూతన దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేసి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశిర్వదించారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి చంద్రశేఖర్ యాదవ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు..కార్యకర్తలు.. తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ సమితి సన్నాహ సమావేశం నూతన కమిటీలు..




జన సముద్రం జిల్లా ప్రతినిధి:- భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్న పురం శ్రీశైలం గారి ఆధ్వర్యంలో స్థానిక శ్రీ శ్రీశ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది అనంతరం ఆలయ ప్రాంగణంలోనే ఉత్సవాలకు సంబంధించిన సన్నాహ సమావేశం నిర్వహించడం కార్యాచరణ ప్రారంభించడం జరిగింది,ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ చైర్మన్ భువనగిరి గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం అధికారులు చేసే నియమ నిబంధనలు పాటించాలని, అధిక శాతం మట్టి విగ్రహాలను వాడి ప్రకృతిని కాపాడాలని ఆయన అన్నారు, శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక దేవాలయం అభివృద్ధి గురించి తనకు వీలైనంత తొందరగా రోడ్డు వేస్తానని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ గౌరవ సలహాదారులు శ్రీనివాస్ గౌడ్ దేవరకొండ నరసింహ చారి

2024 . 2025 బోనగిరి గణేష్ ఉత్సవ నూతన కమిటీ సభ్యులు

**ఉపాధ్యక్షులు:-**1మహంకాళి సురేష్ చారి 2 కళ్యా నాగరాజు 3 నామోజు రాజు చారి 4 గీస కొండల్ 5 వాస నర్సింగ్ 6 నాగు నరేష్ 7 పెంట నితీష్ 8 తాదూరి రాజ్ కుమార్ 9 సరగడ అమర్ 10 కానుగంటి ప్రేమ్ కుమార్

**ప్రధాన కార్యదర్శులు:-** 1 గౌలి కార్ కిసాన్ జి 2 కుంచం రాజు3 రాళ్ల బండి కృష్ణ చారి 4 బెల్లంకొండ చంద్రకాంత్

**కోశాధికారి:-** 1 పోకల రవీందర్ **ఉపకోశాధికారి** 1కానుకుంట్ల రమేష్ **లీగల్ అడ్వైజర్:-**1 సాలువేరు వేణు ముత్యాల సాయికిరణ్

**ప్రచార కార్యదర్శి:-** 1 బచ్చు వెంకటేష్ గుప్తా 2 వాస సాయి చరణ్ 3 తంగళ్ళపల్లి గిరిధరాచారి 4 తాళ్ల శేఖర్

**కార్యదర్శులు:-** 1 చిన్నగారి బలరాం 2 బుగ్గ రమేష్ 3 నిలిగొండ సంపత్ కుమార్ 4 పిలక సతీష్ 5 కానుకంటి నవీన్

## తెలంగాణ సాయుధ పోరాట యోధులు,అమర జీవి కళ్లెం వీరారెడ్డి గారి స్మారక భవన ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### - సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట వీర యోధుడు,అమరజీవి కామ్రేడ్ కళ్లెం వీరారెడ్డి స్మారకార్థం,ప్రజల అవసరాల కోసం నిర్మించిన భవనాన్ని ఈనెల 30వ తేదీ ఉదయం 11 గంటలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం ప్రారంభిస్తున్నారని ఈ భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు,అభ్యుదయవాదులు,కవులు,కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.బుధవారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని పిల్లాయిపల్లి గ్రామంలో వీరారెడ్డి స్మారకార్థం నిర్మించి ప్రారంభానికి సిద్ధమైన భవనాన్ని సీనియర్ సిపిఎం నాయకులు గూడూరు అంజిరెడ్డి మరియు స్థానిక నాయకత్వంతో నర్సింహ కలిసి పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ అనేక త్యాగాలకు,పోరాటాలకు సాయుధ పోరాట సమరంలో ప్రజల పక్షాన నిలబడి దొరలకు,జాగిర్దారులకు,రజాకార్లకు వ్యతిరేకంగా బాంచన్ దోర కాళ్లు మొక్కుతానన్నా బక్క చిక్కిన పేదలతో బంధువులు పట్టించి అసువులు బాసిన అమరవీరుల గడ్డ పిల్లాయిపల్లి అని అన్నారు.కామ్రేడ్ కళ్లెం వీరారెడ్డి ఆనాడు భూమికోసం,భుక్తి కోసం పోరాడుతూనే కులవివక్షకు వ్యతిరేకం కృషి చేస్తూ అందరికీ విద్య కావాలని గ్రామంలో పాఠశాల ప్రారంభించి అందరికీ విద్యనందించిన కలం యోధుడని అన్నారు.తన జీవితాంతం ప్రజల పక్షాన పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. వారి జ్ఞాపకార్థం నిర్మించిన భవనం ప్రజలకు, ప్రజా పోరాటాలకు ఒక వేదిక కాబోతుందని అన్నారు.30 తేదీన కార్యాలయ ప్రారంభోత్సవానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ తదితరులు ముఖ్య అతిధులుగా పాల్గొంటున్నారని తెలియజేశారు.కావున ఈ సందర్భంగా నిర్వహిస్తున్న బహిరంగ సభ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కొరినారు.ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,సభ్యులు కంజర్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాఅభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### - ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య



కామేపల్లి జనసముద్రంఆగస్టు 28: ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య వెల్లడించారు. బుధవారం కొత్త లింగాలలోని ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత పాలకులు ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా అప్పులమయం చేశారని తోడే కొద్దీ వారి అవినీతి గుట్టలు గుట్టలుగా బయటకు వస్తుందని ఆరోపించారు. ఎన్ని కష్ట నష్టాలు ఎదురైనా సరే ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రజలు సంతోషంగా ఉండటమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అందుకోసం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గత పాలకులు అభివృద్ధి సంక్షేమ పథకాలు వారి అనుచరులకే అందించారని ఆరోపించారు. వారి పాలనలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్, బిజెపి మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని ఆ ఒప్పందంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజాప్రతినిధులు త్వరలో బిజెపి తీర్థం పుచ్చుకోనున్నారని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముందు సాగుతామని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ బాసటగా నిలిచి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుధాకర్, ఎంపీడీవో రవీందర్ ఎస్సై సాయికుమార్, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, కామేపల్లి, కొండాయిగూడెం సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, హనుమంతరావు, కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, పత్తే హమ్మాద్, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, గబ్రు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, బానోత్ నరసింహ నాయక్, అరెం రవి, దేవండ్ల రామకృష్ణ, బావ్ సింగ్, ముక్తి సాంబశివరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపయోగం కోసమే 'కమ్యూనిటీ హాల్': ఎమ్మెల్యే తెల్లం

**– భద్రాద్రి ఖ్యాతిని పెంచేలా కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతాం : పాకాల**



జన సముద్రం న్యూస్, ఆగస్టు 28 (భద్రాచలం) : 'సేవ్ భద్రాద్రి' అధ్యక్షులు పాకాల దుర్గాప్రసాద్, వారి బృందం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని భద్రాచలం శాసన సభ్యులు డా. తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం పట్టణంలోని అభయ ఆంజనేయ స్వామి వారి దేవాలయం ప్రక్కన 'సేవ్ భద్రాద్రి' అధ్వర్యంలో చేపట్టిన మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సతీసమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి భద్రాద్రి రామయ్య దర్శనానికి వచ్చే భక్తులతో పాటు వరదల సమయంలో ముంపు ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రంగా ఉపయోగపడే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం సేవ్ భద్రాద్రి అధ్యక్షులు పాకాల దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలకు, భద్రాచలం వచ్చే భక్తులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ను తీర్చిదిద్దుతామన్నారు. ఏజన్సీ ప్రాంత ప్రజలు తన భుజస్కందాలపై ఎంతో బాధ్యత మోపారని వారి నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రజాసేవే పరమావధిగా ఈ ప్రాంత ప్రజలకు తన తుదిశ్వాస వరకు సేవలందిస్తానని ఈ సందర్భంగా పాకాల దుర్గా ప్రసాద్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రత్నం రమాకాంత్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భీమవరపు వెంకటరెడ్డి, మహ్మద్ జిందా, దొడ్డిపట్ల కోటేష్, మామిడి పుల్లారావు, గాడి విజయ్, మాచినేని భానుతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ పై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలి

**– కొడంగల్ మండల్ ఆగస్టు 28 జనసముద్రం న్యూస్**
**– ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు భీమరాజు డిమాండ్**




తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి విద్యార్థుల జీవితాలు ఆగమ్య గోచరంగా మారినై ఎందుకంటే ఈరోజు పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారంటే వారికి ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ వస్తుందని ఆశాభావంతో విద్యార్థులు చదువుకోవడానికి ముందుకు రావడం జరుగుతుంది. అలాంటి విషయాన్ని గత ప్రభుత్వం చులకన చేసి విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోగా మంత్రులు మరియు ఎమ్మెల్యేలు విద్యార్థుల పైన అనేక రకాల మాటలు అని విద్యార్థుల మనసు నోచుకునే విధంగా మాట్లాడి ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే పెండింగ్లో పెడుతూ వచ్చాయి కావున ఇట్టి విషయాన్ని ప్రస్తుత ప్రభుత్వం గుర్తించి వెంటనే బకాయిలో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ కావచ్చు విద్యార్థుల స్కాలర్షిప్ కావచ్చు ఇవన్నీ చెల్లించి విద్యార్థులకు బాసటగా నిలవాలని రెవల్యూషనరీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది. మరియు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీధర్ గారు మరియు ఆర్ ఎస్ యు నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆజ్మీరా భవాని కుటుంబాన్ని పరామర్శించారు.



జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటించారు ఈరోజు కొత్తపేట గంధంపల్లి గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం అకాల మరణం చెందిన అజ్మీర భవాని కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో కొల్లిపాక సురేష్ గారి కుమార్తె ఓణీల ఫంక్షన్ లో పాల్గొనడం జరిగింది. ఎమ్మెల్యే, ఇటీవల కాలంలో మరణించిన చిర్ర సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా అనారోగ్య బారిన పడిన బానోతు లక్ష్మాను పరామర్శించారు కంటి చికిత్స చేయించుకున్న తీగల వెంకటయ్య ను పరామర్శించారు.కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసలయ్య, కొత్తపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారు పోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, బొమ్మకంటి రాంబాబు, భద్రయ్య, రామయ్య, పసుపులేటి సతీష్, బోడ సాయి, తదితరులు పాల్గొన్నారు.


# పరిసరాల పారిశుద్ధ్యం - మన అందరి లక్ష్యం : డా. పృథ్వి రాజ్ నాయక్




జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర ఆగస్టు 28 మధిర మండల పరిధిలో పీహెచ్ సి దెందుకూరు పరిధి లో ఖమ్మంపాడు గ్రామంలో పి హెచ్ సి వైద్యులు డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్ ఆధ్వర్యంలో పారా మెడికల్ సిబ్బంది జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు ఆదేశాలు మేరకు గ్రామీణ, పట్టణ ప్రాంతంల్లో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ప్రజలకు ఆరోగ్య సూత్రాలు తెలియపరిస్తూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే విషయం మీద ఖమ్మంపాడు గ్రామంలో గత 15 రోజులు నుండి ఇంటిశీటికి ఆరోగ్య సిబ్బంది తిరుగుతూ సీజనల్ వ్యాదులు ప్రభలకుండా పలు ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టారు. మసీద్ రోడ్ బీసీ కాలనీ ఎస్సి కాలనీ హెల్త్ క్యాంపులు నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ నిల్వనీరు లేకుండా చేసుకోవాలి అని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలి అని మలేరియా, డెంగీ చికెన్ గున్యా మెదడువాపు, టైఫాయిడ్, ఇతర వైరల్ ఫెవర్స్ సోకకుండా పలు జాగ్రత్త లు పాటించాలి అని పారా మెడికల్ సిబ్బంది తెలుపుతూ వైద్యశిభిరంలో చిరువ్యాదులకూ చికిత్స చేసి తగిన మందులు ఇస్తున్నారు అదే విధంగా వెలుగు సమాఖ్య గ్రూప్ లను ఐకేపీ సిబ్బంది ద్వారా సమకూర్చి లంకా కొండయ్య బృందం ద్వారా డెంగీ, మలేరియా వ్యాదులపై కళాజాత ద్వారా ప్రచారం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది సి హెచ్ ఒ వి వెంకటేశ్వర్లు హెచ్ఇఓ సనప గోవింద్ హెచ్వి సరోజినీ దేవి ఆరోగ్య పరివేక్షకుడు లంకా కొండయ్య హెచ్ఎస్ సుబ్బలక్ష్మి ఎఎన్ఎమ్ లు భారతి నాగమణి హెల్త్ అసిస్టెంట్ గుర్రం శ్రీనివాస్ జిపి సెక్రటరీ పవన్ ఎంపీడబ్ల్యూ సైధులు మాణిక్యం తిరుపతమ్మ జక్రయ్య ఐకేపీ సిబ్బంది కోటిరెడ్డి రమాదేవి లక్ష్మి అంగన్వాడీ మువ్వ పద్మజ ఆశ కార్యకర్తలు నాగూర్ భీ నాగమణి తదితరులు పాల్గొన్నారు. జిపి సిబ్బందిచే తయారు చేసిన మడ్డి ఆయిల్ బల్స్ నిల్వనీటి గుంటల్లో వేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు



ఎల్కాతుర్తి ఆగస్టు 28 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలంలోని గోపాల్ పూర్ కోదాడి మాధవరావు కూతురి పెళ్లికి హాజరైన రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇంగే భాస్కర్ నూతన వధూవరులను ఆశీర్వదించి నా సమితి సభ్యులు సూరారానికి చెందిన వాసుదేవ్ కుమారుని వివాహానికి కూడా హాజరై వధూవరులను ఆశీర్వదించారు ఇందులో పాల్గొన్నవారు పిట్టల మహేందర్ వెల్తురి స్వామి రవీందర్రావు తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి లక్ష ఇరవై వేల విరాళం అందజేసిన మల్లగారి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో చెరువు కట్ట వద్ద యాదవ సంఘం అధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా లక్ష ఇరవైవేల రూపాయల విరాళం అందజేసిన ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీలు గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,బింగి అచ్చయ్య,యాదవ సంఘం నాయకులు పాల్గోన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వనం శ్రీశైలం గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆంకర్ల అశోక్ ముదిరాజ్ కుమార్తె వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఓబీసీ రాష్ట్ర నాయకులు గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు వనం శ్రీశైలం గౌడ్.

# పార్లమెంట్ స్థాయి సాగునీటి కాలువలపై ఇరిగేషన్ సమీక్ష సమావేశం..



జన సముద్రం జిల్లా ప్రతినిధి: పార్లమెంట్ నియోజకవర్గాల ఇరిగేషన్ కాలువలు స్థాయి సమీక్ష పై ఈనెల 30న జరిగే భువనగిరి పార్లమెంట్ స్థాయి సాగునేటి కాల్వల పనులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశానికి దీర్ఘకాలికంగా వున్న సమస్యల పరిశ్కారానికి విచ్చేయుచున్న ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యటణకు సంబందించి మీటింగ్ స్థలాన్ని పరిశీలించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇట్టి కార్యక్రమానికి కలెక్టర్,అడిషన్ కలెక్టర్ రెవెన్యూ,ఇరిగేషన్ యస్ ఈ,ఇరిగేషన్ ఈఈ,ఆర్ అండ్ బి ఈఈ పిసిసి ప్రధాన కార్యదర్శి పోతున్న ప్రమోద్ కుమార్ , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ,మాజీ ఎంపీపీ రమేష్ రాజ్ కూర వెంకటేష్ బిస్కుంట్ల సత్యనారాయణ, సత్తిరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో తిప్పారపు సంపత్ కు ఘన సన్మానం



జనసముద్రం న్యూస్ హుజురాబాద్ ఆగస్టు 28 తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ విభాగానికి రాష్ట్ర ఇన్చార్జిగా నియమించబడిన యువజన నాయకుడు, సీనియర్ అంబేద్కర్ వాది తిప్పారపు సంపత్ ను బుధవారం ఉదయం హుజురాబాద్ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్ అధ్యక్షతన పుష్ప గుచ్చం, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు రుద్రారపు రామచంద్రం మాదిగ మాట్లాడుతూ దళితుల సమస్యల పట్ల నిరంతరం పోరాడుతున్న తిప్పారపు సంపత్ యొక్క కృషిని, పట్టుదలను కాంగ్రెస్ పార్టీ పెద్దలు గుర్తించి ఎస్సీ అట్రాసిటీస్ విభాగానికి రాష్ట్రస్థాయి లో ఇన్ ఛార్జ్ గా నియమించటం హర్షణీయమని , సంపత్ ద్వారా దళితులపై జరిగే వేధింపుల కేసులు త్వరగా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో సంపత్ ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యులు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్ , కలవల మల్లయ్య , వేల్పుల రత్నం, రామారపు సదానందం, మిడిదొడ్డి రాజయ్య, వేల్పుల ప్రభాకర్, మోరే సతీష్, పాత రఘుపతి, ఇల్లందుల రమేష్ ఉన్నారు

# కరీంనగర్ ప్రభుత్వ,ప్రైవేట్ దవాఖానలు కిటకిట.

**– జిల్లావ్యాప్తంగా విష జ్వరాల విజృంభణ...**



జనసముద్రం న్యూస్:(ఆగష్టు 28) హుజురాబాద్ ప్రతినిధి తెలంగాణ వ్యాప్తంగా ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో కిటకిటలాడుతున్నాయి.జ్వరాల బారిన పడ్డవారు ఆసుపత్రుల్లో చేరుతున్నారు.విష జ్వరాల బారిన పడ్డవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విష జ్వరాలు, డెంగీ ఫీవర్ కేసులు విజృంభిస్తున్నాయి.కరీంనగర్ ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి రోగులతో కిటకిటలాడుతోంది.

**కరీంనగర్ ప్రభుత్వాసుపత్రి కిటకిట...**

కరీంనగర్ జిల్లా ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రిలో ఇప్పటికే ప్రతిరోజు వందల సంఖ్యల్లో రోగులు జ్వరాల బారిన పడి అడ్మిట్ అవుతున్నారు. ప్రతిరోజు వందల సంఖ్యలో డెంగీ టెస్టు నిర్వహిస్తున్నారు.రోజు మూడు నుంచి 5 కేసుల వరకు డెంగీ పాజిటివ్ కేసులు బయపడుతున్నాయి.వచ్చిన రోగులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తూ వైద్యం అందిస్తున్నామని కరీంనగర్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ వీరారెడ్డి తెలిపారు.ఎలాంటి జ్వరం వచ్చినా డెంగీగా భావించి వైద్యులను సంప్రదించాలని ఆయన సూచిస్తున్నారు.

**ప్రభుత్వాసుపత్రిలో సౌకర్యాల కొరతపై రోగుల అసంతృప్తి.**

జ్వరాలు వచ్చి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నామని రోగలు చెబుతున్నారు.వైద్యంతోపాటు సౌకర్యాల కొరత ఉందని ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. రోగులకు సెలైన్ ఎక్కించలేని పరిస్థితి ఉందని స్టాండ్ల కొరత వేధిస్తోందంటున్నారు.అందుకే కిటికీ గ్రిల్స్కి బిగించి సెలైన్లను ఎక్కిస్తున్నారని అంటున్నారు. ముక్కు మూసుకొని బాత్రూంలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని రోగులు చెబుతున్నారు.

**డెంగీ జ్వరం వస్తే ఇలా తెలుసుకోవాలి...?**

సామాన్యంగా ఈ మధ్యకాలంలో ఎలాంటి జ్వరం వచ్చినా డెంగీగా భావించి వైద్యులను సంప్రదించి వైద్యం చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.జ్వరం వచ్చిన మూడు రోజులకి డెంగీగా మారే అవకాశం ఉందంటున్నారు.ఒకవేళ కళ్ళు ఎర్రబడ్డ కాళ్లు చేతులు విపరీతంగా నొప్పులు వచ్చిన డెంగీగా నిర్ధారణ చేసుకోవాలని చెబుతున్నారు.

# దక్షిణ్ ఎక్స్ ప్రెస్ కు యధావిధిగా జమ్మికుంట రైల్వే స్టేషన్ లో హాల్టింగ్ ఇవ్వాలి.







జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 ఆగస్టు కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లోని ప్రముఖ వ్యాపార కేంద్రమైన జమ్మికుంట లో గత వారం, 15 రోజుల నుండి దక్షిణ్ ఎక్స్ ప్రెస్ కు హాల్టింగ్ లేకపోవడంతో ప్రయాణికులు బిత్తర పోతున్నారు. కరీంనగర్ జిల్లాలోనే ఎక్కువ ఆదాయం సమకూరుస్తున్న ప్రముఖ జమ్మికుంట పట్టణ రైల్వే స్టేషన్ కు ఎంతో ప్రాముఖ్యత కలదు. బ్రిటిష్ కాలం నుండే జమ్మికుంట రైల్వే స్టేషన్ కు ఎంతో ఆదరణ కలిగిన విషయం విధితమే. జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండి సుదూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు అష్ట కష్టాలు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం వ్యాపారస్తులు, విద్యార్థులు, ఉద్యోగులు జమ్మికుంట రైల్వే స్టేషన్ నుండే తమ ప్రయాణాలను కొనసాగిస్తుండడం విశేషం. రాత్రి 12 గంటల కు వచ్చే దక్షిణ ఎక్స్ ప్రెస్ ను యధావిధిగా జమ్మికుంటలో హాల్టింగ్ ఇవ్వాలని ప్రయాణికులు, వ్యాపారస్తులు, ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు కోరుతున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే సానుకాల ప్రకటన విడుదల చేయాలని తమ ఆవేదనను వెలిబుచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు. 28, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఇ మాజీ సర్పంచ్ చేగూరి లక్ష్మణ్ రావు – మీర దంపతుల కుమారుడు అనిల్ కుమార్ – అమూల్య ల వివాహం బోడుప్పల్ లోని బొమ్మక్ శాంతమ్మ గార్డెన్స్ లో జరిగింది.ఈ వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా స్టోన్స్ ఇ కషర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్లు బొర్ర సంతోష రమేష్,ధరావత్ జయమ్మ వెంకటేష్,నాయకులు కోరిమిల్ల గోపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి,ఆలేటి నర్సింగ్ రావు,ఎరుకల సుదర్శన్ గౌడ్,కుంచారపు బిక్షపతి,ఆలేటి బాలరాజ్,ఆమిదాల రవికుమార్ గౌడ్,ఆకుల శ్రీనివాస్,చేగూరి వెంకటేష్, రమానంద్,ఎరుకల నాగరాజు,కోట్ల పెంటేష్,కోరిమిల్ల మచ్చేందర్ రెడ్డి,రాము తదితరులు పాల్గొన్నారు.

# రేపు కొలనుపాకకు రానున్న గవర్నర్ ఏర్పాట్లు పరిశీలించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



జన సముద్రం జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గురువారం ఆలేరు మండలం కొలనుపాక సోమేశ్వర ఆలయం,జైన మందిరాన్ని సందర్శించనున్నారు. ఈ మేరకు ఆలేరు నుండి కొలనుపాక పరిసర ప్రాంతాల్లో రోడ్లు,పరిసర ప్రాంతాలు క్లినింగ్,ఏర్పాట్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.వీరి వెంట మండల, పట్టణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## కుటుంబ సమేతంగా వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారినీ దర్శించుకొని శ్రావణమాస ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్...

**– స్వామి వారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...**



జనసముద్రం న్యూస్(ఆగస్టు 28) హుజురాబాద్ ప్రతినిధి వేములవాడ ఆలయంలో శ్రావణ మాసం సందర్భంగా కుటుంబ సమేతంగా కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రాజ రాజేశ్వర స్వామి భక్తుడిగా శ్రావణ మాసం సందర్భంగా వేములవాడ రాజ రాజేశ్వర స్వామి దర్శనం చేసుకున్నాం.వేములవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి వేములవాడ ఆలయం పై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక భక్తులు వచ్చే ఆలయం అని ఆలయం మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది.తెలంగాణ ప్రభుత్వ పక్షాన దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యానికి అనుగుణంగా శాస్త్రోక్తంగా వేధపడింతుల,శృంగేరి పీఠాధిపతి సలహా సూచన మేరకు ఆలయం విస్తరణ చేస్తాం.శివుని ఆశీర్వాదం అడుగుతున్నాం.నేను, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ కలిసి తిరుమలలో ఉన్న నిత్యాన్నదాన కార్యక్రమంలాగ వేములవాడ లో కూడా నిత్యాన్నదాన సత్రం ఏర్పాటు చేస్తాం.భక్తులు,దాతలు కూడా సహకరించాలి.రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభించాలని అనుకుంటున్నాం.తిరుమలలో వెంగమాంబ సత్రం మాదిరి వంటకి సంబంధించి అత్యాధునిక సామాగ్రి తో సహా అన్ని ఏర్పాట్లు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాధించాలి,తిరుపతిలో అన్నదాన సత్రం ప్రారంభించిన ఎన్టీఆర్ గారిని జ్ఞాపకం ఉంచుకుంటాం,వేములవాడ లో భక్తులు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇచ్చే వారినీ జ్ఞాపకం ఉంచుకుంటాం,ఎన్ని కష్టాలు వచ్చిన అందరూ సహకరించాలి,భక్తులు,స్వచ్ఛంద సంస్థలు దేవాలయానికి సహకరించాలి,నిత్యాన్నదాన సత్రం ప్రభుత్వం నుండి భవన నిర్మాణానికి ఆది శ్రీనివాస్ తో కలిసి పునుకున్నం.కార్తీక మాసం వరకు ఈ నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభిస్తాం.ఇది దక్షణ కాశి,భక్తులు కోడెలు కట్టేస్తారు.నేను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే భవిష్యత్ లో వేములవాడ గోశాల కి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధి శ్రీనివాస్ ను పంపించారు.వేములవాడ లో ఉన్న 2 ఎకరాల స్థలాన్ని టూరిజం కి అప్పగించారు.స్వచ్ఛందంగా కుల సంఘాలు సత్రాలు కట్టుకొని భక్తులకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్నారు. తెలంగాణ లో రైతాంగం అంత సమృద్ధిగా వర్షాలు కురుస్తూ ఆయు ఆరోగ్యాలతో ఉండాలనీ ఆ స్వామి వారిని కోరుకున్న.భక్తులు ఇచ్చిన కోడె లు పక్కదారి పట్టకూడదు.మేము ఇద్దరం భక్తుల లాగా దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాం,దేవాలయ దాతలకు హృదయ పూర్వక విజ్ఞప్తి చేస్తున్న ఆలయ అభివృద్ధికి సహకరించాలన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం.






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 ఆగస్టు తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై, పాఠశాల మౌలిక వసతులపై నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ టీచర్స్ జేఏసీ (టీచర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ) ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నరసింహ రెడ్డి కి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిలో భాగంగా ఉపాధ్యాయుల సమస్యలు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని, సిపిఎస్ విధానం రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, పెండింగ్ డిఏలను వెంటనే విడుదల చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సానుకూల ప్రకటనను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి జి. హర్షవర్ధన్ రెడ్డి, టీజేఏసీ చైర్మన్ ఎం. మణిపాల్ రెడ్డి, టీజేఏసీ సెక్రటరీ జనరల్ పి.సత్యనారాయణ, వైస్ చైర్మన్ లు ఎన్. యాదగిరి, కొంగల వెంకట్, టి, కృష్ణ, చాగంటి ప్రభాకర్, రఘునందన్ రెడ్డి మరియు టీజాక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

**– గణేష్ మండపాల నిర్వహకులు పోలీసు అనుమతి తప్పని సరి**

**– మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 గణేష్ నవరాత్రులను దృష్టిలో పెట్టుకుని మహబూబాబాద్ జిల్లా పరిధిలో గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించేందుకుగాను మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ తరపున గణేష్ నవరాత్రి మండపాల నిర్వహకులకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ప్రకటన ద్వారా పలు సూచనలు చేశారు. గణేష్ మండపాల నిర్వహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తప్పని తీసుకోవాల్సి వుంటుందని. ఇందుకోసం ముందుగా నిర్వహకులు తాము ఏర్పాటు చేసే గణేష్ ప్రతిమ ఎత్తు, ఏర్పాటు చేస్తున్న ప్రదేశం. నిమజ్జనం తేదీ, ప్రదేశం మొదలైన సమాచారంతో తెలంగాణ పోలీస్ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ప్రోటోకాల్ వెబ్సైట్ https://policeportal.tspolice.gov.in ద్వారా మండపాల నిర్వహకులు పూర్తి వివరాలను నమోదుచేసుకోని రిజిస్ట్రేషన్ చేసుకోవాలి, దరఖాస్తు చేసుకున్న అనంతరం సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులు ఆన్ లైన్ ద్వారా అనుమతులు జారీచేస్తారని తెలిపారు. గణేష్ మండపాలను ఎవరికి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలి. మండపం ఏర్పాటు చేసే స్థలం కోసం సంబంధిత శాఖల వారితో అనుమతులు తీసుకోవాలి. గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ వారి అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలి. షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరును ఉపయోగించాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి. వృద్ధులు, చదువుకునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా తక్కువ శబ్దకాలుష్యంతో స్పీకర్లను ఏర్పాటు చేసుకోవాలి. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలి. మండపాల్లో ఎట్టిపరిస్థితులోను డిజేను ఏర్పాటు చేయరాదు. గణేష్ ప్రతిమలు కూర్చుండబెట్టే ప్రదేశంలో షెడ్ నిర్మాణంలో మంచి నాణ్యత గల షెడ్ ఏర్పాటు చేయవలెను. గణేష్ మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి. గణేష్ మండపాలకు వచ్చే భక్తుల సందర్శను దృష్టిలో వుంచుకోని మండపాలలో భక్తుల కోసం క్యూలైన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాలంటీర్లను నియమించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధం. విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారులతనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారు. మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి.

## పరువు నష్టం కేసులో లోకేష్ క్రాస్ ఎగ్జామినేషన్

"చినబాబు చిరుతిండి..25 లక్షలండి" పేరుతో అసత్య కథనంపై నారా లోకేష్ వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 29న జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కి ఆయన హాజరు కానున్నారు. అవాస్తవాలతో ఉద్దేశపూర్వకంగా తనను డ్యామేజ్ చేయాలని ఈ స్టోరీ వేశారని లోకేష్ తన న్యాయవాదుల ద్వారా రిజిస్టర్ నోటీసుని ఆ పత్రికకు పంపించారు. ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం వేశారని ఆ పిటిషన్ లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో తాను అసలు విశాఖలోనే లేనని ఖండించారు. ప్రభుత్వం ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన అతిథి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు.

## దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగొముల గ్రామానికి చెందిన వంగూరి జంగయ్య యాదవ్,శివకుమార్ యాదవ్ ల తండ్రి వంగూరి బిక్షపతి దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన నాయకులు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,నాయకులు గొట్టిముక్కల నరేందర్ రెడ్డి,తంతరపల్లి భాస్కర్ గౌడ్,ఆమిదాల శ్రీధర్ గౌడ్,కోరిమిల్ల గణేష్ రెడ్డి,ఆలేటి నరసింహ,ఆమిదాల చంద్రయ్య గౌడ్,సుంకరి యాదిరెడ్డి,కొలిచెలిమ ఐలయ్య,వంగూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్య నిజాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.28) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి బుధవారం ఉదయం నిత్య నిజాభిషేకం ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి సుప్రభాత సేవ అనంతరం పాలు,పెరుగు,పంచదార పంచామృతాలతో పాటు సుగంధ ద్రవ్యాలతో నిజాభిషేకం వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించి,మంగళ నిరాజనాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

## నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి:- జాడి గంగాధర్



జన్నారం రిపోర్టర్ జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 ఎస్సీ తెగలలో ఉన్న నేతకాని కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నేతకాని ప్రత్యేక కార్పొరేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జాడి గంగాధర్ డిమాండ్ చేశారు. బుధవారం మధ్యాహ్నం జన్నారం మండలంలోని మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం నేతకాని జనాభా 15 లక్షలకు పైగా ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన నేతకాని కార్పొరేషన్ హామీని నిలబెట్టుకోవాలన్నారు. నేతకాని కార్పొరేషన్ ఏర్పాటు చేయనీయడల ఆందోళనలు చేపడతామని అన్నారు.

## వివాహ వేడుకకు హాజరైన గోలి నరేందర్ రెడ్డి




యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు.28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని వంజరివాడ వాస్తవ్యులైన ఆకారపు శ్యామల – నర్సింహా ల చిన్న కుమార్తె కావ్య వివాహం బుధవారం రోజున బీబీనగర్ ఫేమస్ ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఇట్టి వివాహ వేడుకకు ముఖ్యఅతిథులుగా తాజా మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి అయన సతీమణి హాజరై నూతన వధూవరులను ఆశీర్వాదించటం జరిగింది.ఈ కార్యక్రమంలో గొలనుకొండ శ్రీకాంత్,రాంపల్లి శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.


## గురునాథ్ రెడ్డిని కలిసిన తెలంగాణ రాష్ట్ర డీజీపీ.



కొడంగల్ మండల్ ఆగస్టు 28 జనసముద్రం న్యూస్. కొడంగల్ తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ ఆర్. గురునాథ్ రెడ్డిని రాష్ట్ర డీజీపీ జితేందర్ రెడ్డి కలిశారు. హైదరాబాద్లో గురునాథ్ రెడ్డి కార్యా లయంలో ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురవీధుల్లో శ్రీకృష్ణ భగవాన్ ఊరేగింపు

**– ప్రబోధానంద యోగీశ్వరుల శిష్య బృందం**






ఎల్కతుర్తి ఆగస్టు 28 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో హుజురాబాద్ కమిటీ శాఖ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పురవీధుల్లో శ్రీకృష్ణ భగవాన్ విగ్రహం ను గ్రామంలో పురవీధుల్లో ఊరేగించి శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల శిష్య బృందముచ్చే శ్రీ కృష్ణాష్టమి విగ్రహం ఏర్పాటు చేసి మూడు రోజులపాటు కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు ప్రతిరోజు ప్రత్యేక భజనలు భగవద్గీత పారాయణం వంటివి నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు బుధవారం రోజు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు భజనలు నిర్వహించి మహా మంగళ హారతులతో పురవీధుల్లో చేయడం జరిగింది అనంతరం భక్తులు పల్లకిలో శ్రీకృష్ణుని విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరణ చేసి భక్తుల భజనలు చేస్తూ గ్రామములోని కార్నల్ చౌరస్తా గ్రామపంచాయతీ వద్ద ఊరేగింపు కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా పల్లకిలో నిర్వహించారు శ్రీకృష్ణ భగవాన్ విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఊరేగింపులో పల్లకి సేవలో రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ దంపతులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యులు సతీష్ చారి, రమేష్ చారి, గోపికృష్ణ, వంశీకృష్ణ, రాంబాబు, రామస్వామి, తిరుపతి, శ్రీ కుమార్, శివ సాయి, నరేష్, రాహుల్, సరిత, జ్యోతి, హిమ బిందు, చంద్రమ్మ, మౌనిక, దివ్య, శకుంతల, శ్రీదేవి రాధిక, ఎల్కతుర్తి కమిటీ జమ్మికుంట కమిటీ లక్షెట్ పేట్ కమిటీ సభ్యులు ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల శిష్య బృందం పల్లకి సేవలో భక్తులు పాల్గొన్నారు

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి, కొత్తపేట గ్రామంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటనలు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో కొల్లిపాక సురేష్ గారి కుమార్తె ఓణీల ఫంక్షన్ లో పాల్గొనడం జరిగింది, ఇటీవల మరణించిన అజ్మీర భవాని పిల్లలు నరేష్, మోహన్ల కుటుంబ సభ్యులు పరామర్శించిన ఎమ్మెల్యే, ఇటీవల కాలంలో మరణించిన చిర్ర సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించారు అదేవిధంగా అనారోగ్య బారిన పడిన బానోతు లక్ష్మా, పరామర్శించారు జరిగింది ఇటీవల కంటి శాస్త్ర చికిత్స చేయించుకున్న తీగల వెంకటయ్య ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసలయ్య, కొత్తపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారు పోతుల రామ్మూర్తి, మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, పుల్లూరి బాలరాజు, బొమ్మకంటి రాంబాబు, దాని సరి భద్రయ్య, ఉన్నాం రామయ్య, పసుపులేటి సతీష్, బోడ సాయి, తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందనం.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మానుకోట జిల్లా శాఖ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని స్థానిక వందేమాతరం ఫౌండేషన్ లో గురువందన కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమానికి సభాధ్యక్షులుగా జంజిరాల నాగరాజు వ్యవహరించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ఏ .వి.ఎన్ రెడ్డి తపస్ రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు రావడం జరిగింది. తపస్ ఆధ్వర్యంలో ఈ ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన గ్రహీతలు గందె జయశ్రీ,, పెనుగొండ యాకేందర్, అక్కెర శంకర్, గుడిమెల్ల సురేష్, లూనావత్ శంకర్, గట్టు రజిత, పసుల సునీత,కోడం రామస్వామి, బూరుగు కుసుమకుమారి, పోతుగంటి సరిత, కొలిపాక శ్రీనివాస్, రుద్రారం సంధ్యారాణి, కుందారపు బాల లింగం, వేముల రమేష్, వంగ ప్రతిభ, కాటూరి శ్రావణ్ కుమార్, లునావత్ మాంజి, సకినాల మహేష్, కొడిపాక రమేష్ ల ను తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ శ్రీ ఏ.వీ.ఎన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ. పి .ఎస్ అమలు చేయాలని కోరారు. అదేవిధంగా 317 జీవో బాధితులకు న్యాయం చేసి వారి యొక్క సొంత జిల్లాలకు వెళ్లే విధంగా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ లో ఉన్న డి. ఎ . లను విడుదల చేయాలని, అదేవిధంగా పెండింగ్లో ఉన్న బకాయిలన్నింటిని విడుదల చేయాలని కోరారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కానుగంటి హనుమంతరావు మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్నటువంటి ఉపాధ్యాయ సమస్యలన్నింటినీ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుడి బోయిన గోపికృష్ణ ,ఖమ్మం విభాగ కార్యవాహ శ్రీ చేపూరి రామచంద్రరావు ,మానుకోట జిల్లా కార్యవాహ పింగిలి శ్రీనివాసు , పులి సరోత్తమ్ రెడ్డి వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షులు తక్కల్ల పల్లి రవీంద్ర , పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు రాగి సోమ నరసయ్య చారి, జివిలికపల్లి నరహరి, రావుల బుచ్చయ్య, భోగ నవత, వనం పద్మ అదేవిధంగా వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మేరుగు రమేష్, ఆకోజు అరుణ్ కుమార్ , దుండిగుడి సురేష్, కోడూరు మధుసూదన్ రెడ్డి, బండా శ్రీనివాసరెడ్డి అమరగొండ మహేందర్, వోమా సంతోష్, మండల రాజు, కందగట్ల వెంకటరమణ , కందగట్ల వెంకటేశ్వర్లు, సామల రమేష్, చెన్నోజు కళ్యాణ్ ,తెమడ హరిబాబు, గుజరాతి శివకుమార్ ,కొండ సుధాకర్, మునుకుంట్ల మధుకర్, మొదలగువారు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పింఛన్ దారులకు పండుగే

అమరావతి పెన్షన్?దారులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రతి నెలలా కాకుండా.. సెప్టెంబర్ నెలలో ముందుగానే పెన్షన్ ఇవ్వనుంది. ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం.. ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో ఈ నిర్ణయం తీసుకుంది. గ్రామాల్లో లేకపోవడం, ఏదైనా కారణం వల్లనైనా 31వ తేదీన పెన్షన్లు అందకపోతే.. సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

# జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్ట్. 28 మహబూబబాద్ జిల్లా టౌన్ పరిధిలో బుధవారం పట్టణంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని సర్జికల్, జనరల్ మెడిసిన్, వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ పేషేంట్ వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్ల యొక్క కేసు షీట్ లను పరిశీలించి వారికి అందిస్తున్న వైద్యాన్ని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులలో ఉన్న మందులను పరిశీలించారు. ఆసుపత్రులలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి.హబ్ కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడినుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ జగదీశ్వర్,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

# జిల్లా మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వర్యంలో

**– విద్యార్థినీ విద్యార్థులకు హెల్ప్ లైన్ నంబర్ల పై అవగాహన**







జనసముద్రం న్యూస్ : ఆగస్టు 28 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి మండలంలోని పెద్ద బొంకూర్ జెడ్ పి ఎచ్ ఎస్ పాఠశాలలో పెద్దపల్లి జిల్లా మహిళా సాధికారిత కేంద్రం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా సాధికారిత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్, సి ఎచ్. స్వప్న, ఫైనాన్స్ లిటరసీ, ఎస్. సంధ్యా రాని మాట్లాడుతూ అడపిల్లకు భద్రత లేదనే భయంతో ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకు తగ్గి పోతుందని, ఆడ పిల్లల కోసం ప్రత్యేక చట్టాలు, ఉన్నాయని వారికి ప్రత్యే కమైన హెల్ప్ లైన్ నంబర్ 1098 ఉందని, హెల్ప్ లైన్ నంబర్ల గురించి ప్రతి ఒక్క విద్యార్థికీ,అవగాహన ఉండలన్నారు ఆడ పిల్లలు చాల జాగ్రత గా ఉండలని గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి వివరించారు, పిల్లలందరికీ చదువు ఒక అయుధం వంటిదని, మంచిగా చదువు కుంటే మంచి ఉన్నత స్తాయిలో ఉంటారాని, వారి కోసం కేంద్ర రాష్ట్ర పథకాలు ఉన్నాయని,ఉన్నత విద్య, అవకాశాలు, స్కాలర్ షిప్ ల గురించి వివరించారు. సైబర్ క్రైం గురించి దాని హెల్ప్ లైన్ నంబర్ 1930 మరియు శి, టిం సేవలు, మితో సాక్షి వంటి సేవల గురించి వివరించారు. అనంతరం, అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడికి వచ్చిన గర్భిణీ స్త్రీలకు బాలింతలకు , పిల్లలకు, పోషకాహార విలువలను, రక్త హీనతను గురించి వివరిస్తూ పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి సుకన్య సంవృది యోజన పథకాల గురించి వివరించారు. అనంతం కొత్త పల్లి గ్రామ వ్యవసాయ మహిళా కూలిలకు, మహిళా చట్టాలు సఖి కేంద్ర సేవలు, అత్యవసర పరిస్తితులలలో ఉపయోగపడె హెల్ప్ లైన్ నంబర్లు 181,112,100 గురించి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమం లో జెడ్. పి. ఎచ్. ఎస్ ఇంచార్జ్ హెడ్ మాస్టర్ : వి. మమత,ఉపాధ్యయులు: సౌమ్యా, మంగ, పోషణ అభియన్ జిల్లా కో ఆర్డినేటర్: అనిల్,అంగన్వాడి టీచర్: శంకరమ్మ,మహిళలు,పిల్లలు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా ఇప్పించాలి

**– జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కే రామకృష్ణ**






యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్ట. 28,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కే రామకృష్ణ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. చిన్నారులకు వ్యాధులు రాకుండా వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా ఇప్పించాలని వారు తల్లిదండ్రులకు సూచించారు. అలాగే వ్యాక్సిన్ వివరాలు,వ్యాక్సిన్ నిల్వల గురించి ఫార్మసిస్టును అడిగి తెలుసుకున్నారు. ఫార్మసిస్టుకు పలు సూచనలు చేశారు. అనంతరం పీహెచ్సి పరిధిలోని రాఘవపూర్ సబ్ సెంటర్ ను సందర్శించి ఇమినైజేషన్ పనితీరును పరిశీలించారు. అలాగే సమీపంలోని అంగన్వాడి కేంద్రంను సందర్శించి రక్తహీనత,పౌష్టికాహార లోపం,గర్భిణీ మహిళలకు పలు రకాల సూచనలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సుఖ ప్రసవం కోసం తర్ఫీదైనా,నైపుణ్యం కలిగిన గైనకాలజిస్టులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అలాగే వివిధ రకాల వ్యాక్సిన్ లపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా ఇమినైజేషన్ అధికారి డాక్టర్ కే రామకృష్ణ సూచించారు. వైద్య సేవలను మరింతగా విస్తరించాలని సిబ్బందికి సూచించారు.

## డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ డాక్టర్ అయేషా ఉస్మాన్ ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



జనసముద్రం న్యూస్ : ఆగస్టు 28 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ చేసే ప్రభుత్వ వైద్యుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రంలో డిప్యూటీ సివిల్ సర్జన్ గైనకాలజి స్పెషలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అయేషా ఉస్మాన్ గత 8 నెలల నుంచి విధులకు సరిగ్గా హాజరు కాకుండా, ముందస్తు అనుమతి లేకుండా సెలవులు వినియోగించుకోవడం గమనించామని, గత 8 నెలలో ఆ డాక్టర్ ఒక రోజు కూడా రెసిడెంట్ డాక్టర్ గా 24 గంటల డ్యూటీ నిర్వహించలేదని తెలిపారు. ఎమర్జెన్సీ సేవలలో విధులు నిర్వహించే వైద్యురాలు విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్యాన్ని పరిగణలోకి తీసుకుంటూ డిప్యూటీ సివల్ సర్జిన్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ గైనకాలజిస్టులు వారికి కేటాయించిన డ్యూటీ సమయంలో ఆస్పత్రులలో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆసుపత్రులలో డ్యూటీ సమయంలో ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే వైద్యుల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజెయు జిల్లా అధ్యక్షులు మొహమ్మద్.షానూర్ బాబా



యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు. 28) జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో బుధవారం రోజున మోటకొండూర్ మండలానికి చెందిన సాక్షి విలేకరి లోడే చంద్రశేఖర్ సోదరుడు లోడే మధు– భవ్య శ్రీ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. వారితో పాటు టీజేయు మహిళ ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళా రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్,జర్నలిస్టులు లోడె చంద్రశేఖర్ మరియు చామల మల్లారెడ్డి,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొట్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

## 25 సం,,లు గడిచినా చెదిరిపోని ప్రజా నాయకుడు మాజీ సర్పంచ్ శంకర్ ఒక్కడే




ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్)ఆగస్టు 28:– ఖానాపూర్ నియోజకవర్గంలోని జన్నారం మండలం పోనకల్ గ్రామంలో 20 సంవత్సరాలు గడిచిన చెదిరిపోని ప్రజా నాయకుడు మాజీ సర్పంచ్ రాగల శంకర్ ఒక్కరే. గత సర్పంచి హయాంలో పోనకల్ గ్రామంలో అభివృద్ధికి సహకారానికి చేయూతకు నేనున్నానని సర్పంచ్ హోదాలో గ్రామంలో అనేక అభివృద్ధి చేసిన గ్రామ సర్పంచ్, అనంతరం ఎంపీటీసీగా గ్రామ నాయకుడిగా గ్రామంలో అనేక వారికి సహకారం అందిస్తూ నేనున్నానని గ్రామములో రాగుల శంకర్ తెలియజేస్తున్నారు. ఒంటరిగా పోనకల్ గ్రామంలో స్వచ్ఛందంగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే రకంగా ఈ మాజీ సర్పంచ్ స్థానిక సర్పంచ్ ఎన్నికల వరకు కొనసాగిస్తే, పోనకల్ సర్పంచ్ పదవి మాజీ సర్పంచ్ శంకరదే అని గ్రామంలోని జనాలు అనుకుంటున్నారు

# ఇంద్రవెల్లి మండలంలో గంజాయి మొక్కలు



ఖానాపూర్ నియోజకవర్గ ( జన సముద్రం) ఆగస్టు 28 ఖానాపూర్ నియోజకవర్గం లోని ఇంద్రవెల్లి మండలంలోని సాలె కూడా గ్రామ శివారులో గిరిజన రైతులు పండిస్తున్న గంజాయి పంటను పోలీసులు గుర్తించారు పత్తి పంట చేను మధ్యలో 50 గంజాయి మొక్కలు నాటారు వాటినీ స్వాధీనం చేసుకొని పంట యజమానులు నైతం జ్యోతిరావు నైతం మంతులు పై కేసు నమోదు చేసినట్లు ఏస్ ఐ సునీల్ తెలిపారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ఆగస్టు 28 మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం లో తాళ్ల పూసపల్లి గ్రామంలోని చంద్రకళ(లేట్)–సత్తయ్య ల కుమారుడు వేణు వివాహం వధువు రాజేశ్వరితో జరగగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ ఈ వివాహ మహోత్సవానికి హాజరై నూతన మధువరులకు నూతన వస్త్రాలు బహుకరించి అక్షింతలు వేసి వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, నరేటి కొమరయ్య, రాచర్ల రాములు, సమ్మెట వెంకన్న, సత్తయ్య,యాదగిరి, వీరన్న,సుధాకర్,అనిల్, రాజేందర్,శ్రావణ్, సురేందర్,వంశీ,సుభాష్ తదితరులు పాల్గొన్నారు...

## దర్గా ను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి – దర్గా ముజావర్ (నిర్వాహకుడు ) షేక్ గోరెమియా.



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి జన సముద్రం న్యూస్ (ఆగస్ట్ 28): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి నాలుగో వార్డ్ గాంధీ పురం గ్రామంలోని పవిత్ర దర్గాను ధ్వంసం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని దర్గా ముజావర్( నిర్వాహకుడు) షేక్ గోరేమియా కోరారు. వివరాల్లోకి వెళితే... గాంధీ పురం గ్రామానికి చెందిన షేక్ గోరెమియా( 80)అదే గ్రామంలో ఉన్నటువంటి దర్గాను తన సొంత ఖర్చులతో నిర్మించుకొని, దర్గాకు వచ్చే భక్తులు తమ మొక్కులు తీర్చుకొని ఎంతోకొంత సాయం చేయగా వచ్చిన డబ్బులతో దర్గాను అభివృద్ధి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అయితే అదే గ్రామానికి చెందిన షేక్ లతీఫ్, అన్వర్, జానీ మియా అనే వ్యక్తులు గత రెండు రోజుల క్రితం రాత్రి వేళలో ఎవరు లేని సమయంలో వచ్చి దర్గాను,పరిసరాలను ధ్వంసం చేసి, హుండీలో ఉండే నగదును అపహరించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు తనపై హత్య యత్నం చేయడానికి కూడా ఒడి కట్టారని తెలియజేశాడు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశామని,ఇంతటి దౌర్జన్యానికి పాల్పడినప్పటికీ వారు తిరిగి వారిపై రివర్స్ ఫిర్యాదు ఇచ్చారని తెలిపాడు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వీరిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో వీరిరువుల మధ్య ఉండే భూ వివాదం వలనే ఇంతటి దారుణానికి ఒడిగట్టారని పలువురు అభిప్రాయపడ్డారు.

## డిండి లో ఘనంగా వన మహోత్సవ వేడుకలు.





జనసముద్రం ఆగస్టు 28: డిండి:– శ్రావణమాసంలో నిర్వహించుకునే పండుగలలో భాగంగా నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలో బుధవారం వన మహోత్సవ( చెట్ల కిందికి ) వేడుకల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుకున్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కుటుంబాల సమేతంగా స్థానిక అగ్రికల్చర్ ఫామ్ లో గ్రామ దేవతలకు నైవేద్యాలు సమర్పించి,పూజలు నిర్వహించి వన మహోత్సవ కార్యక్రమాన్ని ఆనందోత్సవాల నడుమ విజయవంతంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాసుల ఐలేష్ చారి, ఉప్పునుంతల శ్రీనివాస్ చారి,ఉప్పునుంతల బీమా చారి, కాసుల వెంకటేష్ చారి,బుచ్చా చారి, కాసుల మహేష్ చారి, వెంకటేష్ చారి, అమృతమ్మ, రాధమ్మ , మేఘమాల, జయమ్మ, సరిత, కవిత, నాగమణి, రేణుక, సంధ్య, అలివేలమ్మ, నవ్య, చందన రేణుక చిన్నారులు సాయి నందిత, శ్రీనిధి, సుచరిత, జోష్న, హర్షిత, ఆదర్శ, అచ్యుత్, దీక్షిత్ అద్వితి, దివ్యశ్రీ, జాషు, సాయి తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**– కాలి బూడిదైన విలువైన పత్రాలు, నగదు, బంగారు ఆభరణాలు**

**– ప్రభుత్వం ఆదుకోవాలంటున్న బాధిత కుటుంబం**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం జన సముద్రం న్యూస్ ఆగస్టు 28 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండల పరిధిలోని మంగువాయిబాడవ గ్రామంలో మంగళవారం పొడియం సురేష్ కు చెందిన ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురైంది. ఈ అగ్ని ప్రమాదంలో నగదుతో పాటు బంగారు ఆభరణాలు, విలువైన ఆస్తి పత్రాలు కాలిపోగా భారీగా ఆస్తి నష్టం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో సురేష్ కుటుంబ సభ్యులు ఇంటి బయట పనులు చేసుకుంటున్నారు. ఈ ఘటనలో వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆరుబయట ఉన్న కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఇంటి నుంచి పొగలు రావడం గమనించి ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే ఇల్లంతా మంటలు చెలరేగి పొగతో నిండిపోయింది. మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ ప్రమాదంలో 2 లక్షల నగదు, ఒక లాప్ టాప్, 2 సెల్ ఫోన్లు, 2 ఉంగరాలు, చైన్, డిగ్రీ సర్టిఫికెట్స్, విలువైన సామాగ్రి కాలిపోయినట్టు తెలిపారు. షార్ట్ సర్క్యూట్ తో చెలరేగిన మంటలు పక్కనే ఉన్న గ్యాస్ సిలిండర్ అంటుకొని పేలడంతో మంటలు మరింత ఎక్కువై ఇల్లంతా కాలి పోయింది. కండ్ల ముందే కట్టుకున్న ఇల్లుతో పాటు కష్టపడి సంపాదించుకున్న బంగారు నగలు, నగదు ఆస్తి పత్రాలు అగ్నిప్రమాదంలో దగ్ధం కావటంతో బాధిత కుటుంబ సభ్యుల బాధ వర్ణణాతీతం. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు తమను ఆదుకోవాలని బాధితులు వేడుకొంటున్నారు.

## యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో కీర్తన మెరుగైన వైద్యం కోసం 1,20,000/- రూపాయల ఆర్థిక సహాయం.






జనసముద్రం వార్త (ప్రతినిధి) ఆగస్టు 28 యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా , పరకాల గ్రామానికి చెందిన అనాగొంది సారయ్య – ప్రత్యూష దంపతుల కూతురు కీర్తన ( 3 సంవత్సరాలు ) ఊపిరితిత్తుల సమస్యతో గత 5 రోజుల నుండి అమృత పిల్లల హాస్పిటల్ హనుమకొండలో అత్యవసర చికిత్స పొందుతుంది. ఒక్క రోజుకు సుమారుగా 70,000 రూపాయలు ఖర్చు అవుతున్నాయి. వైద్యం కోసం ఆర్థిక పరిస్థితి బాగుగాలేనందున , ఈ కష్టకాలంలో వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , వరంగల్ ఉప్పరపల్లి రాజ్ కుమార్ , ఊరటి రవికుమార్ , గజ్జెల సుమన్ , పోలీస్ కానిస్టేబుల్ పెంతల అశోక్ తన వాట్సప్ సోషల్ మీడియా ద్వారా , వీరి కుటుంబానికి సహాయం చేయవలసిందిగా కోరడంతో దాతలందరి సహకారంతో ముఖ్యంగా రక్తదాతలు , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు , వరంగల్ పోలీస్ శాఖ వారి సహకారంతో సేకరించిన అమౌంట్ 1,00,000 రూపాయల చెక్కు , నగదుగా 20,000/- రూపాయలు మొత్తం అమౌంట్ 1,20,000/- రూపాయలు మెరుగైన వైద్యం కోసం " అనాగొంది కీర్తన " తండ్రి అనాగొంది సారయ్య కు ఆర్థికంగా సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్థికంగా సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

ఈ కార్యక్రమంలో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , పోలీస్ కానిస్టేబుల్ పెంతల అశోక్ , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , మునిగాల రాము , సృజన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , ఊరటి రవికుమార్ , యాద రవికుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , కార్తిక్ , అమర్ , మహేష్ , నగేష్ , చిరంజీవి , భాస్కర్ , సూర్య ప్రకాష్ , శ్రీనివాస్ , మానస , రజిత , రేణుక , శృతి , సతీష్ , రమేష్ , ప్రశాంత్ , అశోక్ , నరేష్ , రవి , కుమార్ , నవీన్ , చంద్రశేఖర్ , ప్రసాద్ , కుమారస్వామి , కృష్ణ , సునీల్ , హరి , బిక్షపతి , శ్రావణ్ , మధు గార్లు పాల్గొనడం జరిగింది.

## భద్రాచలం దివ్య క్షేత్రంలో నిరంతరంరామసేవ లో పాల్గొన్న వాగేయకారుని మరణం పట్ల సంతాపం తెలిపిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.



జనసముద్రం ఆగస్టు 28 బ్యూరో చీఫ్ ఏపీ & టిజి పాల్గొన్నప్రముఖ వాగ్గేయకారుడు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో నిర్వహించే ప్రముఖ కార్యక్రమాలలో దశాబ్దాల కాలం పాటు స్వామివారి కార్యంలో పాల్గొంటూ శ్రీరామ భక్తుల అభిమానాన్ని పొందిన శ్రీ శేషం రాధాకృష్ణమూర్తి మాస్టారు మృతి చెందడం పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తెలియజేశారు. స్థానిక ఎఇడెడ్ పాఠశాల ఉపాధ్యాయునిగా పనిచేస్తూ విద్యార్థుల మెప్పును పొందుతూ, భద్రాచలం రామాలయంలో అనేక సంవత్సరాలు శ్రీరామ కార్యాలలో పాల్గొని భక్తుల అభిమానం పొంది శ్రీరాముని భక్తిని తన అణువణువు నింపుకున్న మహనీయుడు శ్రీ రాధాకృష్ణమూర్తి గారు ఆయన గారి మరణం రామభక్తులను పట్టణ ప్రజలను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని తెలియజేస్తూ అర్థ శతాబ్దం పైగా శ్రీరామ సేవ లో నిరంతరం పాల్గొన్న రాధాకృష్ణ మాస్టారు మోక్ష రాముని దివ్య పాదాల చెంతకు చేరుకుంటారని రవికుమార్ శర్మ తెలిపారు. అచంచలమైనశ్రీరామ భక్తుని మరణం పట్ల బాధనువ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రెగ్యులర్ ఎంఈఓ ల నియామకం లేకపోవడంతో బోసిపోతున్న ఎం ఆర్ సి కార్యాలయాలు.

**– ఇన్ చార్జి ఎంఈఓ లకు ఎఫ్. ఆర్. ఎస్. (ఫేస్ రీడింగ్ సిస్టం) హాజరు విధానాన్ని అమలుపరచాలి.**







జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 28 ఆగస్టు కరీంనగర్ జిల్లాలో పలు మండలాలలోని ఎం ఆర్ సి (మండల రిసోర్స్ సెంటర్లు) బోసిపోతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే కరీంనగర్ జిల్లాలోని జమ్మికుంట, శంకరపట్నం, మానకొండూర్ తదితర మండలాలలో ఇన్ చార్జి విద్యాశాఖ అధికారులు లేకపోవడంతో కార్యాలయాలు వెలవెలబోతున్నాయి. ఒక్కో ఇన్ చార్జి ఎంఈఓ కు మూడు నుండి ఏడు మండలాలు కేటాయించిన విషయం విధితమే. ఒక్కో అధికారి అలా వచ్చి ఇలా వెళ్ళిపోతూ ఉండడంతో ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగా సమస్యలు, పాఠశాలల మౌలిక వసతుల రూపకల్పన తదితర అంశాలను పరిశీలించకపోవడంతో విద్యా వ్యవస్థ అధోగతి పాలవుతుంది. కొందరు ఇన్ చార్జి ఎంఈఓ లైతే కరీంనగర్ జిల్లా కేంద్రానికే పరిమితం కావడంతో పాఠశాలల పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. ఇటీవలనే ఓ మండల ఇన్ చార్జి విద్యాధికారి తన మాతృ సంస్థ (వేగురుపల్లి) పాఠశాల ని పూర్తిగా విస్మరించి జిల్లా కేంద్రానికి పరిమితమై రాజకీయ నాయకుల చెప్పుచేతల్లో బానిసగా వ్యవహరిస్తుండడం విద్యాశాఖకు సిగ్గుచేటుగా ఉండడం గమనార్హం. తద్వారా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల "వేగురుపల్లి" లో విద్యార్థుల నమోదు సంఖ్య పూర్తిగా పడిపోయింది. ఆయా మండలాలలోని ఇన్ చార్జి ఎంఈఓ లకు బయోమెట్రిక్ హాజరు విధానం, ఎఫ్.ఆర్.ఎస్ (పేస్ రీడింగ్ సిస్టం) హాజరు విధానాన్ని అమలు చేయడంలో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నరసింహారెడ్డి, ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు ఆర్. జె. డి. వరంగల్ కె. సత్యనారాయణ రెడ్డి, కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) సి.హెచ్.వి.యస్. జనార్దన్ రావు పూర్తిగా విఫలమయ్యారు. సామాన్య ఉపాధ్యాయులపై అజమాయిషి చెలాయిస్తూ పైశాచిక ఆనందం పొందుతూ ఉండడం విశేషం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రెగ్యులర్ యం.ఈ.ఓ. ల నియామకాలు చేపట్టాలని ఉపాధ్యాయులు, సంఘ నేతలు, మేధావి వర్గాలు, సామాజిక విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు "డిమాండ్" చేస్తున్నారు.

## ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందం అన్నదానం




RK Helping Hands
RK
Hands that helps needy

రైల్వే కోడూర్, జన సముద్రం న్యూస్, ఆగస్టు 28. ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కవారిపల్లి క్రాస్ నుండి 2.5 కిలోమీటర్ల దూరంలో కాశీ నగరం అప్పారావు సర్కిల్ లో ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ బృందం వారు 28-8-2024 గొప్ప అన్నదానం వారు ప్రతి నెల క్రమం తప్పకుండా నెలలో మూడు రోజులు గత మూడు సంవత్సరాలుగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు వృద్ధులకు, దివ్యాంగులకు, బాల బాలికలకు మూడు పూటలా చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి చేతుల మీదగా అన్నదానం జరిపిస్తున్నారు. జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఆర్కే హెల్పింగ్ హాండ్స్ కువైట్ వారి బృందమునకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

ఇలాగే ఎవరైనా కుల మతాలకు, పార్టీలకు, ప్రాంతాలకు అతీతముగా అన్నదానం జరిపించదలసిన వారు ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలసినదిగా కోరుచున్నాము. 9703105755, 9014184279, 9030068619, 9440883384.

## నేడు మాచర్ల లో నూతన మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు కి ఘన సన్మానం



జనసముద్రంన్యూస్, ఆగష్టు28, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల పట్టణంలో ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యుడు, వ్యాపారవేత్త, మాచర్ల నూతన మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన పోలూరు నరసింహారావుకి మాచర్ల పట్టణ ఆర్యవైశ్యులందరిచే ది. 29/08/24 అనగా నేడు గురువారం మధ్యాహ్నం 12 గం.లకు మాచర్ల పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో పోలూరి నరసింహారావు ని సత్కరించి ఘన సన్మానం చేసేదరు. కావున మాచర్ల ఆర్యవైశ్యులందరూ హాజరు కాగలరని కోరడమైనది.

## నాట్లు వేస్తుండగా కబళించిన మృత్యువు

ఇచ్ఛాపురం , ఆగష్టు 28 పిడుగుపాటుకు ఓ మహిళ బలైంది తన వ్యవసాయ క్షేత్రంలో వరి నాట్లు వేస్తుండగా పిడుగు పడడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. వివరాల్లోకి వెళితే ముచ్చింద్ర గ్రామానికి చెందిన సాడి సోమయ్య భార్య సాడి.జానకమ్మ ( 45 ) పొలములో వరి నాట్లు వేస్తుండగా సాయంత్రం 5 గంటల సమయంలో వర్షంతో పాటు ఉరుములు రావడంతో ఆమెపై పిడుగు పడింది. . వరి నాట్లు వేస్తున్న పొల%శీ% లోనే కుప్పకూలింది. పొలంలో నాట్లు వేస్తున్న గ్రామస్తులు , ఆమె కుటుంబ సభ్యులు గమనించి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

## డిండి మండల స్థాయి క్రీడా పోటీలు



జనసముద్రం ఆగస్టు 28: డిండి:- స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీలలో భాగంగా డిండి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఈనెల 30 వ 31 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించి క్రీడాకారుల ఎంపిక నిర్వహించబడుతుందని స్థానిక జడ్పిహెచ్ఎస్ హెడ్మాస్టర్,మండల స్థాయి గేమ్స్ కన్వీనర్,పాపిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని పాఠశాలల నుండి అండర్ 14 అండర్ 17 విభాగాలలో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహించి మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను డివిజన్ స్థాయి పోటీలకు పంపబడతారని,మండల క్రీడల కన్వీనర్ కందుకూరు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ యాదయ్య తెలిపారు.ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని పాఠశాలల క్రీడాకారులు ఉపయోగించుకుని,మండల స్థాయిలో ఎంపికై డివిజన్ స్థాయిలో పాల్గొనాలని వారు సూచించారు.

## ఘనం గా జరిగిన తెలుగు భాషా దినత్సవ సంబరాలు



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, ఆగస్టు 28,ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని కొయ్యలగూడెం గ్రామంలో గిడుగు రామ్మూర్తి తెలుగు భాష వ్యవహారిక భాష అభివృద్ధికి చేసిన సేవలను ప్రశంసిస్తూ ఆయన జన్మదిన నాడు తెలుగు భాషా సంబరాలను స్థానిక ప్రకాశం డిగ్రీ కళాశాల నందు శ్రీ శ్రీ కళావేదిక వారి ఆధ్వర్యంలో నేడు 28/8/24న ఘనంగా నిర్వహించబడినవి. డాక్టర్ కత్తిమండ ప్రతాప్, అంతర్జాతీయ చైర్మన్, శ్రీ శ్రీ కళావేదిక. శ్రీమతి కొల్లి రమావతి, జాతీయ కన్వీనర్ గారి సారథ్యంలో కార్యక్రమం అద్భుతంగా రూపకల్పన చేయబడినది. డాక్టర్ టి. పార్థసారథి, కళాశాల డైరెక్టర్ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి, శ్రీ శ్రీ కళావేదిక, శ్రీ ఎస్. కిరణ్ కుమార్, ఏలూరు జిల్లా యువజన కార్యదర్శి ,కార్యక్రమ నిర్వహణలో భాగస్వామ్యమైనారు.గిడుగు రామ్మూర్తి గారు వ్యవహారిక భాషాభివృద్ధి".. అనే అంశంపై చర్చ జరిపిన విద్యార్థులు, వాడుక భాష తెలుగు భాష ఔన్నత్యం" గూర్చి కవిత గానం చేసిన విద్యార్థులకు బహుమతి జ్ఞాపిక, ప్రశంసా పత్రాలతో సత్కరించడమైనది. జ్యోతి ప్రజ్వలన కళాశాల ప్రధానాచార్యులు శ్రీ సిహెచ్ హనుమాన్ చౌదరి జై శ్రీ విద్యార్థులకు తెలుగు భాషాభివృద్ధి పై సూచనలు చేసినారు. కళాశాల చైర్మన్ శ్రీ వి జనార్ధన్ రావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు తెలుగు భాషాభివృద్ధిపై సందేశాన్ని ఇచ్చినారు, ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు, 30 అధ్యాపకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు



## డా. బొడపాటి దాస్ సేవలన్ గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**– తూర్పుగోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ బత్తిన రామకృష్ణ**



గోకవరం జన సముద్రం న్యూస్ ఆగస్టు 28. డాక్టర్ దాస్ సేవలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వ పరమైన పదవి రావడం అభినందనీయమని తూర్పు గోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ బత్తిన రామకృష్ణ అన్నారు. మంగళ వారం గోకవరంలో మీడియాకి విడుదల చేసిన ఒక ప్రకటనలో మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ కార్యక్రమాలతో సుమారు 9 శాఖలకు సిఆర్పి గా పని చేస్తూ ప్రభుత్వపరమైన అనేక విషయాలను ప్రజలకు వివరిస్తూన్న బోడపాటి దాసు సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం లైంగిక మరియు వేధింపు & దుర్వినియోగ కమిటీ సభ్యుడు గా డాక్టర్ బోడపాటి దాస్ ని ప్రభుత్వం నియమించడం పట్ల తూర్పు గోదావరి జిల్లా మానవ హక్కుల ఫౌండేషన్ చైర్మన్ హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం పొందుగల గ్రామానికి చెందిన డాక్టర్ బోడపాటి దాస్ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో విస్తృతమైన సేవలు చేశారని వైద్య ఆరోగ్య శిశు సంక్షేమ రెవిన్యూ పోలీస్ ఇలా సుమారు 15 శాఖలను సమన్వయ పరుస్తూ అనేక అవగాహన కార్యక్రమాలు చేస్తూ చట్టాలపై పూర్తిస్థాయి మక్కువతో పనిచేసే బోడపాటి దాస్ గత మూడు సంవత్సరాల క్రితం తన సర్వీసింగ్ మరింత విస్తృత పరచాలని. మానవ హక్కుల ఫౌండేషన్ స్థాపించి జాతీయ అధ్యక్షులుగా పనిచేస్తూ ఉమ్మడి తెలుగు రాష్ట్రల్లో అన్ని డిపార్ట్మెంట్ అవగాహన కార్యక్రమాలు చేస్తూ మానవ హక్కులకు ఎక్కడ భంగం కలిగిన తన స్థాయిలో స్పందిస్తూ బాధితులకు న్యాయం చేయడానికి చేస్తున్న కృషి మరువ లేనిదని అంతటి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బోడపాటి దాస్ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరపున లైంగిక మరియు వేధింపులు మరియు దుర్వినియోగ కమిటీ సభ్యుడు గా ( సెక్సువల్ హరాస్మెంట్ మరియు అంబుస్మెంట్ డైరెక్టర్ ) నియమించడం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో అనేక మంది స్వచ్ఛంద సేవా సంస్థలకు గుర్తింపు ఇచ్చినట్లని బత్తిన రామకృష్ణ అన్నారు.డాక్టర్ బోడపాటి దాస్ సేవలన్ గుర్తించి ఉగాండా దేశమునకు చెందిన క్రిస్టియన్ గ్లోబల్ మినిస్ట్రీ అండ్ డిసపల్ షిప్ ఇనిస్ట్యూట్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్ లారెన్స్ ఓరివి 28 నవంబర్ 2023 న తాను చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించిందని అంటూ ఎవరైనా సరే ఫలితాన్ని ఆశించకుండా తన పని తాను చేసు కుంటూ వెళితే ఫలితం అనేది తనకు తానుగానే వస్తుందని దానికి ఉదాహరణ మా జాతీయ అధ్యక్షులు బోడపాటి దాస్ అని బత్తిన రామకృష్ణ అన్నారు.

## ధర్మారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్







జనసముద్రం న్యూస్ : ఆగస్టు 28 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మాత్రమే సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ధర్మారం మండలం కొత్తూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగన్వాడి సెంటర్, వైరల్ జ్వరాలకు గురైన బాధితుల ఇండ్లు, కటికనపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు వేదిక, మల్లాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ధర్మారం తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు, త్రాగునీటి సరఫరా, ప్రజారోగ్యం, ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు, రేషన్ సరఫరా, ఇందిరా మహిళా శక్తి మొదలగు పలు అంశాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి రోజు చెత్త సేకరించి, దానిని సెగ్రిగేట్ చేయాలని అన్నారు. గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా త్రాగునీటి సరఫరా సజావుగా ఉండేలా పర్యవేక్షించాలని, ఎక్కడైనా వచ్చే నీటి లీకేజీలు వంటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్యాయం చేసుకుంటూ వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ వైరల్ జ్వరాలు, డెంగ్యూ జ్వరాల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, నీరు నిల్వ ఉండటం వల్ల వచ్చే ప్రమాదాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. గ్రామాలలో అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు మొదలగు సిబ్బంది ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. రెగ్యులర్ గా ఫాగ్గింగ్ నిర్వహించాలని, మురికి కాల్వలను శుభ్రం చేయాలని అన్నారు. గ్రామంలో వన మహోత్సవం కింద నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో ఫ్యాన్, కుర్చీ విద్యుత్ సరఫరా లైట్లు మొదలగు మౌలిక వసతుల కల్పన చేయాలని కలెక్టర్ సూచించారు. ధర్మారం మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో పెండింగ్ ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులు సెప్టెంబర్ 30 నాటికి పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో ఉండే విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అవసరమైన చోట నూతన విద్యుత్ లైన్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఎక్కడ డార్క్ ఏరియా ఉండకుండా స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశ లత, మండల ప్రత్యేక అధికారి , పంచాయతీరాజ్ శాఖ డీఈ , మిషన్ భగీరథ డీఈ రోహిత్, ఎంపీడీవో, తహసిల్దార్ రజిత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ వైద్యులకు, వైద్యులకు, మహిళలకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలి.



జనసముద్రం న్యూస్. పాచిపెంట మండలం. తేదీ : 28 ఆగస్టు 2024. ప్రత్యేక రక్షణ అవసరం.ఆసుపత్రుల్లో కనీస భద్రత సదుపాయాలు కల్పించి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆడవాళ్ళ పై అత్యాచారం చేయాలన్న ఆలోచన యువతకు రాకుండా ఉండేవిధంగా, భయం కలిగించే విధంగా చట్టాలు ఉండాలని ప్రజాశక్తి వేసిన బులిటెన్ డాక్టర్ గంట వెంకటరమణ, రవిచంద్ర,సి.హెచ్. ఓ. శోభ రాణి ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.పాచిపెంట ఆరోగ్య కేంద్రం వద్ద ఈ సందర్భంగా శ్రామిక మహిళా నేత కే. పార్వతీదేవి, సి.ఐ.టి.యు నాయకులు కోరాడ ఈశ్వరరావు సంయుక్తంగా మాట్లాడుతూ శిక్షలు సరిగా లేకపోవడం భయంలేని కారణంగా ఇటువంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని మహిళలకు రక్షణ కావాల్సిందే అదే సమయంలో డాక్టర్లు ప్రత్యేక రక్షణ అవసరం రాత్రి,పగలు తేడా లేకుండా డాక్టర్లు విధులు నిర్వహిస్తారు. పనిచేసే చోటా ప్రత్యేక సదుపాయాలు ఉండాలి. రక్షణ సెల్ ఒకటి దేశవ్యాప్తంగా అమలు చేయాలి.ఇటువంటి ఘటనలు భవిష్యత్తులో జరగకుండా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. సుప్రీంకోర్టు అటువంటి తీర్పునిచ్చి భవిష్యత్తులో మహిళల పట్ల,ఆడపిల్లల పట్ల ఎలా ఉండాలని యువతకు అవగాహన కల్పించాలి.అలాగే కలకత్తాలో జరిగిన వైద్యరాలపై ఘటనకు సంబంధించి ధోషులను బహిరంగంగా ఉరితీయాలి. నిజమైన దోషులను గుర్తించాలి. ఆ రకంగా శిక్ష పడితే మహిళలకు రక్షణ ఉంటుందని లేదంటే ఇప్పుడు ఎన్ని చట్టాలు ఉన్న ఆ చట్టాలు సక్రమంగా అమలు చేయకపోవడం వలన భయం లేకుండా పోతుందని ఆ రకంగా శిక్ష పడితే మహిళలకు రక్షణ ఉంటుందని లేదంటే ఇప్పుడు ఎన్ని చట్టాలు ఉన్న ఫలితం ఉండదనిఆవేదన వ్యక్తం చేశారు. యువత మద్యానికి గంజాయికి బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీలను పురుషులతో పాటు సమానంగా సమాజం చూసినప్పుడే ఈ పరిస్థితుల నుంచి మార్పు వస్తుందని కొలకత్తా ఘటన వెనక ఉన్న నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలి. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని అన్నారు. ఇది సభ్య సమాజం తలదించుకునే ఘటన ఇటీవల కాలంలో వైద్యులపై ఆసుపత్రులపై దాడులు పెరిగిపోతున్నాయని కోల్కత్త వైద్యరాలపై అత్యాచారానికి పాల్పడి ఆమెను కిరాతకంగా హత్య చేసిన వంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటువంటి అవగాహనతో పనిచేసి దోషులు పట్ల ఎటువంటి ఒత్తిడి లేకుండా కఠినంగా శిక్షించే విధంగా చర్యలు తీసుకుంటేనే సమాజం అభివృద్ధి అవుతుందని ఇప్పుడిప్పుడే మహిళలు అనేక రంగాల్లో రాణిస్తున్నారు. శాస్త్ర శాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి అవుతున్న క్రమంలో పురుషులతో సమానంగా అద్భుతమైనటువంటి స్థాయికి వెళ్తున్నటువంటి పరిస్థితి ఉంది.నేడు ఆ పరిస్థితుల నుంచి ఇటువంటి దుర్మార్గాలు వలన మహిళలు వంటింటికే పరిమితమయ్యే రోజులు వచ్చే పరిస్థితి నుంచి కాపాడాలని అన్నారు.

## గుబ్బాలమ్మ గుడి కమిటీ చైర్మన్ గా ఆచంట రాజు



గోకవరం. జన సముద్రం న్యూస్ ఆగస్టు. 28 గోకవరం గ్రామదేవత శ్రీ గుబ్బాలమ్మ గుడి ఆలయ కమిటీ చైర్మన్ గా గురువారం నాడు ఆచంట రాజు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరుకానున్నారు. సాయంత్రం మూడు గంటలకు ఈ ప్రమాణ స్వీకారోత్సవం జరగనున్నది. సుదీర్ఘంగా రాజకీయ అనుభవం కల్గిన రాజు టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకి సేవలందించారు. ఆయన సేవలు గుర్తించిన ఎమ్మెల్యే నెహ్రూ గుడికి చైర్మన్ గా రాజును నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు అందరూ హాజరు కావాల్సిందిగా రాజు విజ్ఞప్తి చేశారు.

జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం



# బీసీ మేలుకో- నీ రాజ్యం ఏలుకో" నినాదంతో పోరాడి బీసీల రిజర్వేషన్లు సాధిద్దాం.!

### - బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



చట్టసభలలో బీసీలకు 50 శాతంరిజర్వేషన్ల సాధనకై బీసీ మేలుకో నీరాజ్యం ఏలుకోనినాదంతోచైతన్యంతో సంఘటితమై పోరాడాలనిబీసీహక్కులసాధనసమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారం బాలసముద్రం లోని కార్యాలయంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యకర్తలసమావేశానికిబత్తినిసదానందంఅధ్యక్షతవహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ తరతరాలుగా అణిచివేయబడిన బీసీలు అన్నిరంగాలలోతీవ్రంగాఅన్యాయానికిగురైనారన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమబీసీమంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని,చట్ట సభలలో రిజర్వేషన్ కల్పించాలని, మహిళా రిజర్వేషన్ల లో బీసీ సబ్ కోటాప్రకటించాలన్నారు.రాష్ట్రప్రభుత్వంకామారెడ్డిబీసీడిక్లరేషన్అమలుపరిచేందుకుయుద్ధప్రాతిపదికన కులగణన జరిపి కులాల జనాభాతేల్చాలని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలన్నారు. యాచించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదిగే వరకు అలుపెరుగని పోరాటాలకు బీసీలు సిద్ధం కావాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి బీసీ ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శినేదునూరిరాజమౌళి , బీసీ నాయకులు ఆదరి శ్రీనివాస్, తోట బిక్షపతి ప్రసంగించారు. నవంబర్ లో జిల్లా మహాసభ నిర్వహణకు ఏర్పడిన తాత్కాలిక కమిటీకి అధ్యక్షుడిగా బత్తిని అనిల్, ఉపాధ్యక్షులుగా బొంతు మల్లన్న, వల్లపు వెంకన్న,బత్తిని సదానందం, ఈగ లావణ్య, సహాయ కార్యదర్శులుగా రామ్ గోపాల్ చారి, ఎస్ రవి ,వీరబోయిన తిరుపతి, అనుకారి అశోక్ ఎన్నికైనారు.

# మండల ప్రచార కార్యదర్శి మనమరాలి 21.



ప్రతినిధి. మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పులి వెంకన్నశ్రీ లత దంపతుల కూతురు నవ్యన్యూటన్ ల కుమార్తె 21( బారసాల) వేడుకకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్ కే లాల్ సాబ్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల యువజన మాజీ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు, రెడ్డి బాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

## పద్మనాభునిపల్లిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ముబ్బాక మండల పరిధిలోని యుపిఎస్ పద్మనాభంపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపిక, యశోధ ల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నతనం నుంచే పండుగలు, సంస్కృతి సంప్రదాయాల పట్ల మక్కువ పెంపొందించాలని వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక కృష్ణులుగా అలంకరించి మురిసిపోయారు. అలాగే సంప్రదాయ దుస్తులు, కోలాటాలతో పిల్లల చేత అడిస్తూ చిన్ని కృష్ణుల చేత ఉట్టికొట్టించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# విద్యుత్ అమరవీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి

### -సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి



మ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ ఉద్యమిస్తూ క్రమంలో హైదరాబాద్ లోని బషీర్ బాగ్ లో పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన విష్ణు వర్ధన్, బాలస్వామి, రామకృష్ణ ల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివని, విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలపై ఉద్యమించాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి అన్నారు. బుధవారం వర్ధన్నపేట డివిజన్ కేంద్రంలో విద్యుత్ అమరవీరులకు విప్లవ జోహార్లు అర్పిస్తూ, వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూవిద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా 2000 సంవత్సరం ఆగస్టు 28న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలోహైదరాబాదులో శాంతియుతంగా నిరసనప్రదర్శనలో పాల్గొన్న ప్రజల పైన, కార్యకర్తల పైన ,పోలీసులు నిర్బంధాన్ని ప్రయోగించి, నిరసనకారులపై కాల్పుల జరిపారని గుర్తు చేశారు.

విష్ణు వర్ధన్, బాలస్వామి, రామకృష్ణ ల పోరాట తెగువ, ప్రాణత్యాగాలతో విద్యుత్ ప్రైవేట్ కరణఆగిపోయిందని గుర్తు చేశారు. విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ నాయకులు దర్గయ్య, వెంకన్న , రాములు, స్వామి, విజయ్, వీరన్న,, రమణయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణం లో జరిగిన దారుణం..

### - ఐదు సంవత్సరాల కన్నకూతురుపై కామంతో కన్నేసిన కన్నతండ్రి కర్కశత్వం..
### - ఫోక్సో కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు



జనసముద్రంన్యూస్, ఆగష్టు 28, పల్నాడు జిల్లా, వెల్దుర్తి, మాచర్ల టౌన్. కన్నకూతురుపై తండ్రి లైంగిక దాడికి పాల్పడిన ఘటన మాచర్ల పట్టణంలోని 7వ వార్డు లో చోటుచేసుకుంది. కూతురికి మూడు సంవత్సరాల వయసు నుండి తండ్రి ఈఘాతుకానికి పాల్పడుతున్నట్లు సమాచారం. ఇప్పుడు ఆ పాపకి ఐదు సంవత్సరాలు.

తల్లికి తెలిసి భర్తను ఖండించింది. ఈవిషయం అత్తా మామలకు చెప్పినా వారు పట్టించుకోకపోగా చెప్పినందుకు వారు కోడలి పైనే మాకొడుకు అలా చేస్తాడా అని విరుచుకుపడ్డారు. అప్పుడు భర్త ప్రవర్తన తట్టుకోలేక కొన్ని రోజుల క్రితం భార్య పిల్లలతో సహా పుట్టింటికి వెళ్ళింది. ఇది రెండు సంవత్సరాల క్రితం జరిగింది. ఇదిలా ఉంటే ఇరవై రోజుల క్రితం భర్త వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామంలోని భార్య పుట్టింటికి పెద్దమనుషులను తీసుకొని వెళ్లి నేను ఇక తప్పు చేయను, మారాను, మరోసారి అలా చేయను నన్ను నమ్ము అని భార్యతో చెప్పడంతో నమ్మి కాపురానికి వెళ్ళింది. అక్కడికి వెళ్ళిన తరువాత అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోగా నిద్రించే ముందు తల్లి, కూతుళ్ళకు మత్తు మందు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చి తాగమని బలవంతం చేసేవాడు. తాగాక నిద్రమత్తులోకి వెళ్ళాక తండ్రి కన్నకూతురు పై లైంగిక దాడికి పాల్పడేవాడు. ఇది పదిరోజుల నుండి జరుగుతున్న పరిస్థితి. మూడు నాలుగు రోజుల క్రితం ఉదయాన్నే చిన్నారి నిద్రలేచి మూత్ర విసర్జన సమయంలో మంట, నొప్పి అని ఏడుస్తుండంతో తల్లి గమనించి తట్టుకోలేక తల్లడిల్లిపోయింది. చిన్నారి వేసుకున్న డ్రెస్ కు మరకలు ఉండడంతో మరలా తన భర్త కూతురుపై లైంగిక దాడికి పాల్పడుతున్నాడని గుర్తించి కన్న కూతురుపై ఇలాంటి నీచాతినీచానికి పాల్పడుతున్న దుర్మార్గపు తండ్రికి శిక్ష పడాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మాచర్ల పట్టణ పోలీసులు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇలాంటి అల్లుడు మాకొద్దు అంటూ చిన్నారి అమ్మమ్మ,తాతయ్య బోరున విలపించారు

# ఆడపిల్లల రక్షణ, అందరి బాధ్యత...

## సర్వోదయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్





బాధ్యత అని అందుకు ప్రతి ఒక్కరు బాధ్యతగా బాలికల భవిష్యత్తుకు భరోసాగా ఇస్తూ వారికి అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని సర్వోదయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్ అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో హింస, లింగ సున్నితత్వం పై బుధవారం సంగెం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శోభ రాణి ఆధ్వర్యంలో బాలికల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సర్వోదయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ కవిరాజ్ హాజరై మాట్లాడుతూ ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత అని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. పాఠశాలలో బాల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేసి బాలల హక్కులకు భంగం వాటిల్లకుండా, సహాయ వ్యవస్థలపై అవగాహన కల్పించే బాల బాలికల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు. 12 మంది విద్యార్థులతో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి మాట్లాడుతూ ఆడపిల్లలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పించాలని, స్త్రీల స్వేచ్ఛ స్వతంత్రాలకు ప్రాధాన్యత ఇచ్చి వారి భద్రతకు భరోసా ఇవ్వాలని, సమాజంలో మహిళల పట్ల గౌరవం, హోదా పెంచేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. సమాజంలో తరతరాలుగా వివక్షకు, అన్యాయానికి గురవుతున్నారని అలాంటి పరిస్థితుల్లో ఆడపిల్లల్ని ఆదరించాల్సిన బాధ్యత మనదేనని అన్నారు. ఆడపిల్లల హక్కుల్ని కాపాడడానికి స్వచ్ఛంద సంస్థలు ప్రజల్లో చైతన్యం తేవాలని కోరారు. బాల బాలికలు వారి లక్ష్యానికి తగిన విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మంచి ఆలోచనలు, ఆశయాలతో వ్యక్తి గతంగా బలంగా ఎదగాలని భవిష్యత్తులో ఇబ్బందులు, సమస్యలు ఎదురైన ఎదుర్కోవడం గాని తప్పని పరిస్థితులలో తల్లిదండ్రులకు పాఠశాల లోని ఉపాధ్యాయులకు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వినోద, స్వప్న, సీత, రవీందర్, సర్వోదయ ఆర్గనైజేషన్ వాణి, ఇందిరా, మహబూబాపాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం వాటర్ ప్లాంట్ వితరణ తిథి భోజన ఏర్పాటుచేసిన కుమారులు



చిట్వేలి జనసముద్రం ఆగస్టు 28 అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం మండల కార్యాలయాల సముదాయం ఎంపీడీవో డిఆర్డిఏ ఉపాధి హామీ లైబ్రరీ విద్యాశాఖ కార్యాలయాలు అన్ని ఒకే దగ్గర ఉండడం ప్రజలకు చాలా సౌకర్యవంతంగా ఉంటుంది దాతల సహకారంతో ఏర్పాటు అయినా వాటర్ ప్లాంట్ ను తాసిల్దారు సుమని ప్రారంభించడం జరిగిందిటుంది సమస్యల కోసం ఏదైనా కార్యాలయానికి వచ్చిన ప్రజలకు త్రాగునీటి వసతి ఇబ్బందిగా ఉండేది ఇక్కడ పరిస్థితిని గమనించిన దాతలు ఆనాల సునీల్ ప్రసాద్ అన్నదమ్ములు ఇద్దరు తమ తండ్రి కీర్తిశేషులైనఆనాల నరసింహులు జ్ఞాపకార్థం ప్రజలకు త్రాగునీటి వసతి కల్పించాలని సంకల్పించి నేడు వాటర్ ప్లాంట్ ను దాదాపు లక్ష రూపాయల వ్యయంతో నిర్మించి ఏర్పాటు చేయడం జరిగింది అలాగే నేడు కొన్ని పాఠశాలలో తిది భోజన ఏర్పాట్లు కూడా చేసి చేశారు తమ తండ్రి ద్వారా తమకు సంక్రమించిన సంస్కారం ఏదో ఒక రకంగా పేద ప్రజలకు ఉపయోగపడాలి అన్నది తన సంకల్పం అని వారు అన్నారు ఎంతోమంది సమస్యల కోసం కార్యాలయాలకు వస్తున్న ప్రజలకు నీటి వసతికల్పించడంతో అక్కడికి వచ్చిన ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది చింతల చలికా ప్రాథమిక పాఠశాలకు ఒక్కటి అక్కడి విద్యార్థులు ప్యూరిఫైడ్ వాటర్ తాగాలని ఉద్దేశంతో సోదరులు ఫ్రిడ్జ్ డొనేట్ చేయడం జరిగింది అలాగే చింతల చిలుక రాజు గుంట అనంపల్లి చెర్లోపల్లి ప్రాథమిక పాఠశాలలో కూడా నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ఆనాల నరసింహులు జ్ఞాపకార్థం వారి కుమారులు పేద ప్రజలకు అన్నదానం చేయడం చాలా గొప్ప విషయం

ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ శేషం రాజు సీనియర్ అసిస్టెంట్ రామ సుబ్బారెడ్డి టైపిస్టు రియాజ్ మౌలా వీఆర్వోలు భజంగరావు మహేశ్వర్ రెడ్డి భాస్కర్ సునీల్ సుధాకర్ సుబ్బరాయుడు శ్రీరాములు పార్వతి కనకరాజా ఎన్ ఆర్ కిషోర్ కుమార్ మమ్మీ డి మనీ శివరామకృష్ణ శ్రీనివాసులు వీఆర్ఏలు సుధాకర్ చక్రపాణి నరేష్ సుబ్బరాయుడు సరస్వతి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ పరిజ్ఞానం అవసరం





బుధవారం 28 జన విజ్ఞాన వేదిక సహకారంతో ధర్మసాగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సైబర్ సెక్యూరిటీపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు.కీలక ఉపన్యాసం చేసిన సైబర్ సెక్యూరిటీ ఏసిపి విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థులు డిజిటల్ యుగంలో ఉన్నారు.ఆన్లైన్లో ఎక్కువ సమయం గడుపుతూ సైబర్ మోసాలు ,బెదిరింపులకు గురవుతున్నారు.అందుకే ఆన్లైన్లో ఎలా గోప్యతను నిర్వహించుకోవాలో, బాధ్యతాయుతమైన డిజిటల్ పౌరసత్వం కోసం శాస్త్ర సాంకేతికాలను ఆకలింపు చేసుకునేందుకు విద్యార్థులు సైబర్ సెక్యూరిటీ అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా అధ్యక్షులు విశ్రాంత అటవీశాఖ అధికారి పురుషోత్తం విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంచేందుకు పర్యావరణ పరిరక్షణ విషయాలు తెలుపుతూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రైస్తవ హక్కుల సంరక్షణ సమితి నియామకం

### పాస్టర్ ప్రభాకర్ ను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక



క్రైస్తవ హక్కుల సంరక్షణ సమిత పద్దపల్ల జిల్లా అధ్యక్షుడిగా పాస్టర్ బెజ్జాల ప్రభాకర్‌ను నియమించారు. మదర్ తెరిసా జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ హక్కుల సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మరియు జాతీయ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ జన్ను ఇర్మియా చేతుల మీదుగా పాస్టర్ ప్రభాకర్‌కు అధికారిక ఎంపిక చేయడమైనది.

పాస్టర్ ప్రభాకర్, క్రైస్తవుల హక్కుల రక్షణ, ఆత్మ గౌరవం కోసం సమితి తరపున కృషి చేయనున్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ, సమస్యలను పరిష్కరించడానికి తన వంతు ప్రయత్నం చేయడానికి ఈ బాధ్యతను స్వీకరించారు. సమితి కార్యాచరణను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో బలోపేతం చేయడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించనున్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ, సమితి ఉపాధ్యక్షులు సిహెచ్ రత్న రాజు, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ ఇసం పెల్లి సుదర్శన్ రాజు, పాస్టర్ రెవరెండ్ కొండపల్లి పీటర్, అధికార ప్రతినిధులు పాస్టర్ కే విజయ్ చందర్, పబ్లిసిటీ కన్వీనర్ జన్ను ఆరోగ్యం, ప్రచార కార్యదర్శి విక్టరీ యహెూషువా, మెడికల్ డిపార్ట్మెంట్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుండి నవ వధువుకు 20,000 వేలు

### - జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అందించనున్న జ్యోతుల నవీన్





గోకవరం. జన సముద్రం న్యూస్ ఆగస్టు. 28 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ మేనిఫెస్టో ద్వారా ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 1 నుండి నియోజవర్గంలో ఉన్నటువంటి నవ వధువుకు 20వేల అందించబడుతుంది. దీనికి సంబంధించిన వివరాలను జగ్గంపేట నియోజవర్గ విస్తృత సమావేశంలో జ్యోతుల నవీన్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరయ్యారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి నియోజవర్గంలోని నవ వధువుకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తామని దీనికి ప్రతి మండలంలో ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసి సెలెక్ట్ చేయడం జరుగుతుందని 18 సంవత్సరాల నిండిన ఆడపిల్లకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. అదేవిధంగా ఉద్యోగ కల్పనకు కూడా ఎనిమిది నెలల కాలంలోనే పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని తెలియజేశారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు లకు అభివృద్ధి కార్యక్రమాలకు 300 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి కి మూడుసార్లు కలిసి అందించానని వాటిని సాంక్షన్ చేసేందుకు కొద్ది కాలం పడుతుంది అన్నారు. అదేవిధంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పెళ్ళికానుక, మెగా డీఎస్సీ వంటి కార్యక్రమాలు కూడా చేయడం జరుగుతుంది అన్నారు. గోకులం షెడ్లు నియోజవర్గానికి ఎక్కువగా తీసుకొచ్చే విధంగా కృషి చేస్తానని దివ్యాంగులకు అక్టోబర్ రెండో తేదీన 5 12 మందికి వారికి కావాల్సిన ఉపకరణాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# గవర్నర్ సమావేశంలో పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్!



దేవ్ వర్మ బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని ప్రముఖులతో సమావేశమయ్యారు. ఇందులో భాగంగా జాతీయ రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతితో గవర్నర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులను గెలుచుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎంతో కష్టపడితే గాని జాతీయస్థాయిలో అవార్డు అందుకోలేరని, సామాజిక సేవలో నిరంతరం కొనసాగాలని విద్యార్థులను, యువతను జాతీయ సేవకు సన్నద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఉన్నత విద్య ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, హనుమకొండ, వరంగల్ కలెక్టర్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

# హైడ్రా తరహా అథారిటీ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి

ప్రభుత్వ,చెరువు శిఖం,నాలాలు,ఎఫ్టీఎల్ భూములను అక్రమించి నిర్మించిన నిర్మాణాలను కూల్చివేస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తున్న హైడ్రా తరహా అథారిటీని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని టీపీసీసీ నాయకుడు రాసూరీ మల్లికార్జున్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.కమిషనర్ ఏవీ రంగనాథ్ విధుల్లో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను తిరిగి అప్పగిస్తున్నందుకు మల్లికార్జున్ హర్షం వ్యక్తం చేస్తున్నట్టు పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మండలంలోని ప్రభుత్వ భూములు అక్రమణకు గురయ్యాయని అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి విచారణ జరిపి ప్రభుత్వ భూములను స్వాదీనం చేసుకోవాలని మల్లికార్జున్ సూచించారు.

# హైడ్రా కేవలం హైదరాబాద్‌కే పరిమితమన్న సీఎం

ఫామ్‌హౌస్‌లు కట్టుకున్న చాలా మంది సెలబ్రిటీలు, రాజకీయ నాయకులు.. డ్రైనేజ్‌ను ఉస్మాన్‌సాగర్, హిమాయత్ సాగర్‌లోకి వదులుతున్నారని.. ఆ నీళ్లు హైదరాబాద్ ప్రజలు తాగాలా.. అని ప్రశ్నించారు. అందుకే కూల్చివేతలు చేపట్టినట్టు తెలిపారు. జన్వాడా ఫామ్‌హౌస్‌ను కేటీఆర్ లీజ్‌కు తీసుకున్నట్టు చెబుతున్నారని గుర్తు చేసిన రేవంత్ రెడ్డి.. లీజు విషయాన్ని అఫిడవిట్‌లో ఎందుకు పేర్కొనలేదని ప్రశ్నించారు. నిబంధనలు అతిక్రమించి కట్టిన ఫామ్‌హౌస్‌ను కేటీఆర్ ఎందుకు లీజుకు తీసుకున్నారని అడిగారు. కేటీఆర్‌ను డిస్‌క్వాలిఫై చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల విషయంలో అధికార పార్టీ, ప్రతిపక్షం అంటూ లేదని తెలిపారు. మొదట కూల్చింది కాంగ్రెస్ నేత పళ్లంరాజు నిర్మాణాన్నే అని తెలిపారు. జన్వాడ ఫామ్‌హౌస్‌కు గ్రామ పంచాయతీ అనుమతులు లేవని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణాలను హైకోర్టు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. హైడ్రాకు పోలీస్ స్టేషన్ స్టేటస్ ఇస్తామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తన ఫ్యామిలీ మెంబర్స్ అక్రమ నిర్మాణాలు ఉన్నా సరే.. తనకు లిస్ట్ ఇవ్వాలని.. తానే స్వయంగా నిలబడి కూల్చేపిస్తానని తెలిపారు. ఒవైసీ కాలేజీ విషయంలో విద్యాసంవత్సరం నష్టపోతుందని సమయం ఇచ్చామని.. విద్యార్థుల భవిష్యత్ ముఖ్యం కాబట్టి ఆలోచిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 111 జీవోను గత ప్రభుత్వం ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. కానీ 111 జీవోను అలాగే ఉంచుతామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదిలా ఉంటే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ బీజేపీకి ట్రాన్స్‌ఫర్ చేసిందని.. అందుకే కవితకు ఐదు నెలల్లో బెయిల్ వచ్చిందంటూ సంచలన కామెంట్లు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదే కేసులో నిందితులుగా ఉన్న కేజ్రీవాల్, సిసోడియాకు నెలలు దాటినా రాలేదని గుర్తుచేశారు.

మరోవైపు.. అందరికీ రుణమాఫీ జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కలెక్టర్ల దగ్గర గ్రీవెన్స్ పెట్టామన్నారు. రుణమాఫీపై హరీష్ రావు, కేటీఆర్ విమర్శలు చేస్తున్నారు. రుణమాఫీ కానివారి లిస్ట్ కలెక్టరేట్‌లో ఇస్తే.. పరిశీలిస్తామన్నారు. ఇప్పటివరకు రూ.17933 కోట్లు రుణమాఫీకి జమ చేశామన్నారు. 2 లక్షలకు పైగా రుణాలు ఉన్నవారు.. పైన ఉన్న అమౌంట్ కట్టేస్తే రూ.2లక్షల రుణమాఫీ జరుగుతుందన్నారు.

# హైదరాబాద్‌కు వచ్చిన వెంటనే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కవిత

దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.. మంగళవారం(ఆగస్టు 27న) బెయిలు మీద జైలు నుంచి విడుదలైన విషయం తెలిసిందే. అయితే.. నేడు ట్రయల్ కోర్టులో విచారణ ఉండటంతో.. ధర్మాసనం ముందు హాజరై నేడు (ఆగస్టు 28న) హైదరాబాద్ నివాసానికి చేరుకున్నారు. అయితే.. కవిత తన నివాసానికి చేరుకున్న వెంటనే మొట్టమొదటగా చేసిన పని.. తన సోదరుడైన కేటీఆర్‌కు రాఖీ కట్టటమే. కేటీఆర్‌కు, కవిత మధ్య ఉన్న బాండింగ్ అలాంటిది మరి. నిన్న జైలు నుంచి వచ్చిన తర్వాత కూడా అన్నను హత్తుకుని కవిత ఏడ్వటంలోనే వాళ్ల మధ్య ఆప్యాయత తెలిసిపోతుంది. మరి.. ఎంతో ప్రేమతో రాఖీ కట్టిన చెల్లికి కేటీఆర్ ఏం బహుమతి ఇచ్చారని ఇప్పుడు చర్చ నడుస్తోంది. అయితే.. ప్రతి రాఖీ పౌర్ణమికి తన అన్న కేటీఆర్‌కు రాఖీ కట్టే కవిత.. ఈసారి మాత్రం జైలులోనే ఉండిపోయారు. ఈ సందర్భంగా.. కేటీఆర్ కూడా కాస్త ఎమోషనల్ అయ్యారు. ఈసారి తన సోదరి కవిత తనతో లేరని.. కానీ తనతో నేను ఎప్పటికీ అండగా ఉంటానంటూ చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే.. ఈరోజు తన చెల్లి రాఖీ కట్టటంతోనే.. రాఖీ ఫీలింగ్ తీరిపోయింది అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు కేటీఆర్. అయితే.. ప్రతిసారి పండుగకు ఇద్దరు రకరకాల గిఫ్టులు ఇచ్చిపుచ్చుకుంటుంటారు. అందులో ఓసారి కేటీఆర్‌కు కవిత హెల్మెట్ గిఫ్ట్ ఇచ్చి.. సరికొత్త పద్ధతికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీంతో.. వీళ్లిద్దరూ ఇచ్చుకునే బహుమతిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. రక్షా బంధన్ అంటేనే.. "నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.." అని చేసే వాగ్దానం. అయితే.. కవిత అరెస్టయినప్పటి నుంచి కేటీఆర్ ఎప్పుడుపడితే అప్పుడు ఢిల్లీకి వెళ్లటం.. బెయిల్ కోసం ప్రయత్నించటం, న్యాయనిపుణులతో చర్చలు జరపటం, అనారోగ్యానికి గురైనప్పుడు హుటాహుటిన ఢిల్లీకి చేరుకుని.. నేనున్నాననే ధైర్యం చెప్పటం.. ఇలా ప్రతిసారి కేటీఆర్, కవితకు అండగా నిలిచారు. చివరికి.. ఐదున్నర నెలల తర్వాత కవితకు బెయిల్ వచ్చిందంటే.. దాని వెనుక కేటీఆర్ చేసిన గట్టి ప్రయత్నం ఉందనటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ఓ సోదరికైనా.. తన ప్రతి అడుగులో.. అది కష్టమైనా సుఖమైనా తన సోదరుడు అండగా ఉండాలనే కోరిక ఉంటుంది. అలాంటప్పుడు.. ఓ చెల్లిగా కవిత జైలులో ఐదున్నర నెలల పాటు ఉండటం, అందులోనూ అనారోగ్యంలో రెండు సార్లు ఆస్పత్రిపాలు కావటం, సుమారు 11 కిలోల బరువు తగ్గిపోయిన పరిస్థితిలో.. ప్రతి సందర్భంలో తోడు ఉంటూ.. ధైర్యం చెప్పటమే కాకుండా.. బెయిల్ వచ్చేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించి చివరికి.. తనను బయటకు తీసుకొచ్చాడంటే.. ఆ సోదరికి తన అన్న దగ్గరి నుంచి అంతకన్న ఇంకేం బహుమతి కావాలి. అందులోనూ.. తాను ఓ తల్లిగా తన పిల్లలకు ఐదున్నర నెలలు దూరంగా ఉండటం ఎంత ఇబ్బందికర విషయమో అంటూ కన్నీళ్లు పెట్టుకున్న కవితను.. తన పేగుబంధానికి దగ్గర చేయటంలో కీలక పాత్ర పోషించి కేటీఆర్.. ఇంకే బహుమతి ఇచ్చి ఆ చెల్లిని అంతకంటే ఎక్కువ ఆనందపర్చగలడు. ఈ క్రమంలో.. కవితకు బెయిల్ ఇప్పించి.. రాఖీ కట్టే కంటే ముందే జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే అతిపెద్ద బహుమతిని కేటీఆర్ ఇచ్చారంటూ బీఆర్ఎస్ శ్రేణులతో పాటు నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఐదున్నర నెలలుగా తనకు దూరమైన చిరునవ్వును కేటీఆర్ తన చెల్లికి గిఫ్ట్‌గా ఇచ్చారంటూ కొందరు అభివర్ణిస్తుండగా.. ఒక అన్నగా.. చెల్లికి బెయిల్ ఇప్పించటం కంటే పెద్ద గిఫ్ట్ ఇంకేముంటుందని మరికొందరు కామెంట్ చేస్తుంటే.. ప్రతి అడుగులో చెల్లికి అండగా ఉండే అన్న దొరకటమే కవితకు దొరికి పెద్ద గిఫ్ట్ అంటూ ఇంకొందరు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి రాఖీ పౌర్ణమి అయిపోయిన పది రోజులకు కవిత రాఖీ కట్టినా.. కేటీఆర్ మాత్రం విలువైన బహుమతి ఇచ్చి.. తన చెల్లి కళ్లల్లో ఆనంద పున్నమి వెలుగులు నింపారు.



# ఒంగోలులో ఎఫ్‌ఎం రేడియో స్టేషన్

దేశవ్యాప్తంగా 234 ప్రాంతాలలో, రాష్ట్రంలో 22 పట్టణాలలో నూతనంగా ఎఫ్ఎం స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. మాతృభాషలో స్థానిక కంటెంట్‌ని పెంచడానికి, ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కొత్త ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రైవేట్ ఎఫ్ఎం రేడియో ఫేజ్ ఇల్ పాలసీ కింద ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. రూ.784.87 కోట్ల అంచనాతో 234 కొత్త నగరాల్లో 730 చానళ్ల కోసం 3వ బ్యాచ్ కిందఈ-వేలం నిర్వహణ ప్రతిపాదనకు ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రాల వారీగా నగరాలు/పట్టణాల జాబితాను, ఎఫ్ఎం చానళ్ల సంఖ్యను బుధవారం పీఐబీ విడుదల చేసింది. కాగా మూడు చానల్స్‌తో ఒంగోలులో ఎఫ్ఎం స్టేషన్ ఏర్పాటు కానుంది. నగరాలు, పట్టణాలలో ప్రైవేట్ ఎఫ్ఎం రేడియో రోల్ అవుట్ కోసం అపరిమితమైన డిమాండ్ ఉంది. ఉపాధి కల్పన, స్థానిక మాండలికం, సంస్కృతిని పెంపొందించడంతోపాటు స్థానికుల్లో ప్రతిభ, నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు కేంద్రం ఈ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తోంది. కాగా ఒంగోలులో ఎప్పుడు ప్రారంభమవుతుందన్న విషయమైవివరాలు, విధి విధానాలు తెలియాల్సి ఉంది.

# మాగాణి సాగు ప్రశ్నార్థకం

ఒంగోలు, ఆగస్టు 28 ఉమ్మడి జిల్లాలో ఈ ఏడాది కూడా మాగాణి సాగు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న సాగర్ కాలువల్లో గత ఏడాది నీరు రాక ఆయకట్టు భూముల్లో పంటలు సాగు కాలేదు. మొత్తం ఆయకట్టు 4.50 ఎకరాలు ఉండగా 3.50 లక్షల ఎకరాలలో ఆ నీరు ఆధారంగా పంటలు సాగు చేస్తారు. అందులో ఇంచుమించు లక్షన్నర ఎకరాల్లో మాగాణి, రెండు లక్షల ఎకరాలలో ఆరుతడి పంటలు వేస్తుంటారు. అయితే గతేడాది కృష్ణానదిలో ప్రవాహం లేక కాలువలకు రాక సాగర్ ఆయకట్టులో మాగాణి సాగు పూర్తిగా నిలిచిపోయింది. వర్షాధారంగా ఆరుతడి పంటలు కొంత మేర సాగయ్యాయి. వేలాది ఎకరాల వరి పంట పండే మాగా ణి భూము లు బీళ్లుగా మిగిలిపోయాయి. అయితే ఈఏడాది జూలైలోనే కృష్ణమ్మ పరవళ్లు తొక్కింది. ఇరవై రోజులపాటు వరద కొనసాగింది. శ్రీశైలం, సాగర్‌డ్యాంలు నిండి గేట్లు ఎత్తి సముద్రానికి నీటిని వదిలారు. దీంతో ఈ ఏడాది సాగుపై సాగర్ ఆయకట్టు రైతులు పూర్తి భరోసాతో ఉన్నారు. అయితే డ్యాంలు నిండి పొంగిపొర్లుతున్నా ఉమ్మడి జిల్లాలో మాగాణి సాగు ప్రశ్నార్థకంగానే కనిపిస్తోంది. జిల్లాలోని సాగర్ ఆయకట్టు రైతులు ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేసుకోవాలని యంత్రాంగం ఇప్పటికే ప్రకటించింది. దీంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. అందుకు ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులే ప్రధాన కారణమని చెప్తున్నారు. సాగర్ కుడి కాలువకు 132 టీఎంసీల నీరు తీసుకొనే అవకాశం స్పష్టంగా ఉంది. అయితే వాస్తవ అవసరం మరో 40 నుంచి 50 టీఎంసీల వరకూ ఉంటుంది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని కుడి కాలువ పరిధిలో సుమారు 11 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. అలాగే వందలాది చెరువులు, ఎస్ఎస్ ట్యాంకులు ఉండటంతో ఆమేరకు అదనపు నీరు అవసరం. పుష్కలంగా వర్షాలు కురిస్తే ఆమేర సాగర్ నీటి అవసరం తగ్గుతుంది. అలాంటి సమయంలో వాటా ప్రకారం వచ్చే 132 టీఎంసీలకు అటుఇటుగా ఇస్తే పంట చేతికి వచ్చేది. గతంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు పంటలు వేశాక వర్షాలు సరిలేకపోతే సాగర్ డ్యాంలో ఉన్న నీటిని పంటలను కాపాడేందుకు ఇచ్చేవారు. రాష్ట్ర విభజన అనంతరం ఆ పరిస్థితి లేకుండా పోయింది. తక్షణం ఉమ్మడి జిల్లా కీలక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై దృష్టిసారించి రైతులకు భరోసా ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది. గతంలో డ్యాంలు పొంగి గేట్లు ఎత్తిన సమయంలో కాలువలకు ఇచ్చిన నీటిని ఆ ఏడాది వాటా నీరు నుంచి మినహాయించేవారు. అలా వచ్చిన నీటితో రామతీర్థం, గుండ్లకమ్మ రిజర్వాయర్లతోపాటు మొత్తం ఎస్ఎస్ ట్యాంకులు, నోటిఫైడ్, నాన్ నోటిఫైడ్ చెరువులు నింపేవారు. తద్వారా వాటా ప్రకారం వచ్చే నీటిని అవసరమైనప్పుడు తీసుకొనే సౌకర్యం కలిగేది. అలాగే ఇప్పుడు తక్కువనీటి అవసరం, తక్కువ కాల పంట సాగు వంటి అంశాలను పరిశీలించి రైతులకు మాగాణి సాగుపై భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పుష్కలంగా వర్షాలు కురవడంతోపాటు నీటి సరఫరాను మెరుగ్గా చేయగలిగితే వాటా ప్రకారం వచ్చే దానితో పంట పండించుకొనే అవకాశం ఉంటుంది. కానీ ఈ ఏడాది ఇప్పటి దాకా పరిస్థితిని చూస్తే తీవ్ర వర్షాభావ పరిస్థితులే కనిపిస్తున్నాయి. రబీ సీజన్‌లోనైనా ఏమేరకు వర్షం కురుస్తుందో తెలియదు. దీన్ని గమనించిన యంత్రాంగం ముందు జాగ్రత్తగా సాగర్ ఆయకట్టుకు సెప్టెంబరు మొదటివారంలో నీరు ఇస్తున్నట్లు ప్రకటించినా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని షరతు విధించింది. ఆ మేరకు అధికారికంగా కలెక్టర్, జలవనరుల శాఖ ఎస్ఈలు ప్రకటన కూడా ఇచ్చారు. దీంతో ఇప్పటి దాకా కృష్ణానది పరవళ్లు చూసి నార్లు పోసిన, పోసేందుకు సిద్ధమైన రైతులు ఆందోళన చెందుతున్నారు. కుడి కాలువకు వాటా ప్రకారం ఇచ్చే 132 టీఎంసీలతోనే సర్దుకోవాల్సి ఉంటుంది. అందులో ఉమ్మడి జిల్లాకు 43శాతం వాటా ప్రకారం 56.70 టీఎంసీల నీరు వచ్చే అవకాశం ఉంటుంది. అయితే ఈ ఏడాది సాగుకు 57 టీఎంసీలు, తాగునీటికి 12 టీఎంసీలు వెరసి 69 టీఎంసీలు అవసరంగా ఎన్ఎస్‌పీ ఒంగోలు సర్కిల్ అధికారులు అంచనా వేశారు. ఈమేరకు నెలక్రితమే ఉన్నతాధికారులకు నివేదించారు. అంటే వాటా ప్రకారం జిల్లాకు వచ్చే నీటి కన్నా వాస్తవ అవసరం దాదాపు 12 టీఎంసీలు అధికంగా ఉంది. ఆ మేర అదనపు నీరు సాగర్ నుంచి ఏ మేరకు వస్తుందన్నది అనుమానమే.

## పంచాయతీలకు నిధులొచ్చాయ్

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 28: నిధులు లేక కునారిల్లుతున్న గ్రామ పంచాయతీలకు ఊరట లభించింది. ఎట్టకేలకు ఆర్థిక సంఘం నిధులు జమయ్యాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతీల జనరల్ ఫండ్‌తోపాటు ఆర్థికసంఘం నిధులను కూడా లాగేసుకోవడంతో గ్రామాల్లో ఎలాంటి పనులు చేసేందుకు అవకాశం లేకుండాపోయింది. నిధుల కోసం వైసీపీ ప్రభుత్వంలో సర్పంచ్‌లు రోడ్డెక్కి ఆందోళనలు చేసినా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అ?ధికారంలోకి రావడంతో స్థానిక సంస్థల పాలకవర్గాలకు ఊరట కలిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పెండింగ్‌లో ఉన్న ఆర్థికసంఘం నిధులను పంచాయతీలకు కేటాయించే విధంగా చొరవ తీసుకున్నారు. ఐదురోజుల క్రితం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులను మంజూరు చేశారు. అవి రెండు రోజులుగా జిల్లాలోని గ్రామ పంచాయతీల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండో విడత నిధులు జిల్లాలోని 729 గ్రామపంచాయతీలకు రూ.37.95 కోట్లు, వడ్డీ కింద రూ.4.64 లక్షలు పంచాయతీ అకౌంట్లలో పడిపోయాయి. ఒక్కో పంచాయతీకి సరాసరిన రూ.1.50 లక్షల నుంచి రూ.5 లక్షల వరకూ వచ్చాయి. ఈ ఆర్థిక సంఘం నిధులు బేసిన్ గ్రాంటు కింద రూ.15.18 కోట్లు, వడ్డీ కింద రూ.3.20 లక్షలు, టైడ్ గ్రాంట్ కింద రూ.22.77 కోట్లు, దాని వడ్డీ కింద రూ.1.44 లక్షలు కలిపి సుమారు రూ.38 కోట్ల మేర వచ్చాయి. వీటి ద్వారా గ్రామ పంచాయతీల్లో అత్యవసర పనులు చేపట్టేందుకు అవకాశం కలిగింది. ప్రభుత్వం ఇటీవల పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం గ్రామసభలను నిర్వహించింది. వాటిలో ఉపాధి పథకం అనుసంధానంతో రోడ్లు, డ్రైనేజీ, పైపులైన్ల నిర్మాణాలు, ఆర్థిక వనరులను పెంచేందుకు అవసరమయ్యే పలు రకాల పనులను అధికారులు ఎంపిక చేశారు. ప్రస్తుతం ఆర్థిక సంఘం నిధులు మంజూరుకావడంతో వాటి ద్వారా ఆయా పనులను సత్వరమే చేపట్టనున్నారు. మరోవైపు ప్రజలకు తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుతోపాటు పలురకాల పనులు చేపట్టేందుకు దోహదపడనుంది. నిర్వీర్యమైన గ్రామ పంచాయతీలను పూర్వవైభవం తెచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవడం పట్ల పాలకవర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## రివర్స్ టెండరింగ్ సహా 12 అంశాలకు ఆమోదముద్ర..!

క్రమక్రమంగా ఆంధ్రప్రదేశ్ పాలనలో తన మార్క్ తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు. ఈ క్రమంలో కేబినెట్ భేటీలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది మంత్రివర్గం. డిజిటలైజేషన్ దిశగా అడుగులు వేస్తోంది ఏపీ ప్రభుత్వం. ఈ క్రమంలో మొదటి సారి పేపర్‌లెస్ ఈ-క్యాబినెట్ సమావేశం నిర్వహించింది. అజెండా మొదలు.. నోట్స్ వరకు అన్ని ఆన్‌లైన్‌లోనే మంత్రులకు అందజేశారు. కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు మంత్రివర్గ సమావేశ మందిరంలో బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తొలి ఈ-కేబినెట్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. 2014-2019 మధ్య కాలంలో నిర్వహించిన కాగిత రహిత (పేపర్‌లెస్) కేబినెట్ తరహా మరొక అధునాతన అప్లికేషన్ వినియోగించి నేడు మొదటి ఈ %-% కేబినెట్ సమావేశాన్ని నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం. ఢిల్లీలోని నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన బహుళ ఫీచర్లతో కూడిన సమగ్ర అప్లికేషన్ ఆధారంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం నేడు ఈ- కేబినెట్ నిర్వహించింది. ఈ-కేబినెట్ విధానంలో మంత్రివర్గ ఎజెండా, కేబినెట్ నోట్స్ ఇలా అన్నీ ఆన్ లైన్ లోనే అందుబాటులో ఉంటాయి. పేపర్‌లెస్ కాన్సెప్ట్‌తో ఈ-కేబినెట్ నిర్వహణ అంటే కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. వాస్తవికతకు అద్దం పడుతుంది. తద్వారా పర్యవేక్షణ సామర్థ్యం పెరుగడంతో పాటు పర్యావరణానికి అనుకూలమైన విధానం. కేబినెట్ నిర్ణయాల అమలు తీరును మంత్రులు సమర్థంగా పర్యవేక్షించే వీలు కలుగుతుంది. ఎక్కడైనా, ఎప్పుడైనా సంబంధిత సమాచారం ఆన్‌లైన్‌లో యాక్సెస్ చేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమాచారం గోప్యంగా ఉంచేందుకు వీలుంటుంది. కేబినెట్ నిర్ణయాల అమలు స్థితిని ఎప్పటికప్పుడు సమర్థవంతంగా పర్యవేక్షించడం, అంచనా వేసేందుకు అనుకూలంగా ఉంటుంది. సమగ్ర డేటా విశ్లేషణ, రిపోర్టింగ్ సామర్థ్యం, అనధికార యాక్సెస్‌ను నిరోధించి సమాచారాన్ని భద్రపరిచేందుకు అవకాశం ఉంది. అవసరమైతే వర్చువల్ కేబినెట్ సమావేశాన్ని ఈ %-% ఆఫీస్ తో అనుసంధానం చేయడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించడం వంటి అదనపు లక్షణాలను కలిగి ఉంది. రాష్ట్రంలో జనావాస ప్రాంతాల్లో 14,000 సీసీ కెమెరాలు ఉన్నాయని, అలాగే ప్రైవేట్ యాజమాన్యంలో, ప్రైవేట్ స్థలాలు మరియ భవనాల దగ్గరున్న సీసీ టీవీలు అనుసంధానం చేయడం ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఉపకరిస్తుంది. కనుక దీనిపై ఒక ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపట్టాలని కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కు సాంకేతికతను జోడిస్తూ ఇన్సిడెంట్ మానిటరింగ్ సిస్టమ్, అలర్ట్ మేనేజ్ మెంట్ సిస్టమ్ ద్వారా రాష్ట్రంలో జరిగే సంఘటనలు ఎప్పటికప్పుడు ప్రత్యక్ష పర్యవేక్షణ చేసి తగు చర్యలు చేపట్టేందుకు వీలుంటుందని అన్నారు. డ్రోన్ల వినియోగం ద్వారా కూడా రోడ్లపై గుంతలు గుర్తించడం, దోమల నియంత్రణ, అంటువ్యాధులు అరికట్టడం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో మందుల పిచికారీ చేసేందుకు దోహదపడుతుందన్నారు. రివర్స్ టెండర్ విధానం రద్దు చేసిన కేబినెట్. పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదించింది. 2019లో లోపభూయిష్టంగా గత ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండర్ విధానానికి స్వస్తి పలుకుతూ రద్దు చేయాలన్న ప్రతిపాదనకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో పాత విధానంలోనే టెండర్లు పిలిచే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నూతన టెండరింగ్ విధానాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి కేబినెట్ కు సూచించారు. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్ యాక్ట్ %-% 2018 సెక్షన్ 4 ప్రకారం సాగునీటి రైతు సంఘాల ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మేజర్ ప్రాజెక్టుల్లో భాగంగా తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టమ్ పరిధిలో సాగయ్యే 89,449 ఎకరాలు, మీడియం ప్రాజెక్టుల క్రింద మడ్డువలసలో సాగు అయ్యే 24,877 ఎకరాలు, సూరంపాలెం మీడియం ప్రాజెక్టు క్రింద 11,931 ఎకరాలు మొత్తంగా 1,26,257 ఎకరాల ఆయకట్టు పరిధిని స్థిరీకరించడం, సంబంధిత ప్రాంత ఓటర్ లిస్ట్ జాబితాను నవీకరించి 90 రోజుల్లోగా సాగునీటి రైతు సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ ఫార్మర్స్ మేనేజ్ మెంట్ ఆఫ్ ఇరిగేషన్ సిస్టమ్స్ అండ్ ఫార్మేషన్ ఆఫ్ వాటర్ యూజర్స్ అసోసియేషన్ నిబంధనలు %-% 2003 (జీవో ఎం.ఎస్ నంబర్ 20, , తేది: 20.02.2003) లోని రూల్ 12 (5) ను తొలగించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం. పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు కేబినెట్ ఆమోదం. ప్రస్తుత పనులు చేపడుతోన్న కాంట్రాక్టు సంస్థతోనే పనులు కొనసాగించేందుకు కేబినెట్ అంగీకారం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఏజెన్సీలు తమ అగ్రిమెంట్ల రేట్లు, ఒప్పందాల ప్రకారం పనులు కొనసాగిస్తూ 6000 క్యూసెక్కుల సామర్థ్యమున్న పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను పూర్తి చేసేందుకు తయారుచేసిన సమగ్ర ప్రణాళికకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఎడమ కాలువ పనులకు సంబంధించిన ప్రీ-క్లోజ్డ్ ప్యాకేజీలలో మిగిలిన బ్యాలెన్స్ పనుల నుండి అవసరమైన / క్లిష్టమైన పనులను రూ. 1226.68 కోట్ల అంచనా వ్యయంతో %ాశీ=% 2024-25 లో ఎల్ఎస్ విధానంలో టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వర్షాలు బాగా కురుస్తున్నందున ప్రస్తుత సీజన్ లో అన్ని రిజర్వాయర్లు, చెరువులు నిండే విధంగా ప్రణాళికాబద్దమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే, విశాఖపట్నం ప్రజలకు తాగునీరు, పరిశ్రమలకు అవసరమైన నీరు అందించేందుకు అవకాశం కలుగుతుంది. విశాఖపట్టణానికి మొదట లిఫ్ట్ విధానంలో నీరు అందిస్తాం.. పోలవరం పూర్తైన తర్వాత గ్రావిటీ ద్వారా పూర్తిస్థాయిలో నీరు అందిస్తాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో సాగునీటి ప్రాజెక్టులు నిర్వీర్యమైపోయాయి.